
శివాజీ

# రంగుల గొంగళి

నవలిక




*I Walked further and further*
*and found the corpse of my desire*
-Sri Aurobindo

బొమ్మలు: రాజు

"ఏనాల నామేస్సర్రావుని లేపెయ్యండి"

కృశ్చేవ్ రామానాయుడిగారి తలకి 'బ్లాక్ హెన్నా' పూస్తూ ఈ మంత్రోపదేశం చేశాడు.

అది రెండు రైసు మిల్లులు, రెండు సినిమా హాళ్లూ పట్టేంత భవనం... మేడమీద గదిలో రామానాయుడు, కృశ్చేవ్, రామాయణం రామ్మూర్తి వున్నారు.

"కుర్రోడు మీల్సు టిక్కెట్లా వుండాడు.. ఎంతుకు లేపాల?"అని స్నానానికి లేస్తూ అన్నారు రామానాయుడు.

"బలేవోరే...మీ గుండె పెద్దది... నామేస్సర్రావు యార్లగడ్డోళ్ల రొయ్యేల చెర్లో కిరసనాయిలు పోయించాడు, మాజేటి మురలీ మనిసి లేదూ. అదే ఆ ఎర్రతోలుది... ఇకిలించి నవ్వుద్ది?!.. దాంతో లీలా మహల్లో కాపడ్డాడు..నాయాల్ని నరకాల్నా వద్దా?" కృశ్చేవ్ బాధపడ్డాడు.

"రేమ్..కృచ్చేవా..ఆడికి అయ్యెయ్యో గొడవలు వుండయ్యి...అయ్యన్ని నా కెంతుకు?" ఎర్రెదవా పెల్లయిన మనిసిని లౌవ్వాడతానా అని ఎవుడేనా అంటాడా?- మెయింటేన్ చేస్తాడు దానికి నచ్చితే అది మెయింటెనౌద్ది. ముర్లీ ఐతే ఏంది? నామేసర్రావయితే ఏందంట?...యెదవా మనిసన్నాక స్వేచ్ఛ అంటె ఎవుడిష్టపకారం ఆడుండాల..ఒదిలెయ్‌గాని...పేజర్ మోగుద్ది...ఏందది...ఎవుడూ? ..."ఆదేశించారు నాయుడుగారు.నాయుడుగారు రొంటికి చుట్టుకున్న పేజర్ చూసి

"మన బేబీ ఝూన్సీ యూనివర్సల్ ప్రింటర్స్ యూనియన్ కుర్రాళ్లు." అన్నారు. రామ్మూర్తి "మన కృశ్చేవ్ వివరించింది అదేనండి...నామేశ్వరరావు మన ప్రింటర్స్ అకౌంటెంటు అయ్యుండి, యూనియన్ కుర్రాళ్లతో కొంచెం సభ్యంగా మాట్టాడకపోతే ఎలా? మీకు మాటరాదా? రోజుకి యెయ్యి కంచాలు లేస్తావుండాయిగదా, యదవది పదేళ్లకే డియ్యేలు, బొయ్యేలు ఇచ్చేదేంది?..అయి నాలుగేళ్లాగండి ఇస్తాం...ఇయ్యం అంటంలేదు గదా-దానికోసం అంత ఇదేందీ అన్నాం...ఔతే మన కామేస్సర్రావు నాయాలు చెడనూకాడు. ..ఆళ్లు పిల్లనాయాళ్లు...చిన్నంగా ఏదో చెప్పాలా? ఏంలేదు...గయ్‌బొయ్‌మని ఆళ్లని ఎగసన దోసి పుల్లలుబెట్టి...ఇంకేంది మనం జేసేది...అంతుకే ముందు నామేస్సర్రావుని లేపెయ్యండి బాబాయ్ అని జెప్తావున్నా." అని టూకీగా చెప్పాడు కృశ్చేవ్.

"అద్దండీ టూకీగా...అన్నట్టు...రంగు పూస్తే మీ జుత్తు భలే ముద్దొస్తోంది" అన్నాడు రామ్మూర్తి అభిమానంతో.

ద్దీ...నీ ...ఏందయ్యా...మరీ అట్టనా పొగిడేది?మాయా బజార్లో వంగర్లాగా" అని రామ్మూర్తిని మందలించి "నామేస్సర్రావుని లేపెయ్యద్దు..ఏంది? ..ఆణ్ణి లేపేత్తే ఎనకమాల్న పోలీసులకి డబ్బులియ్యటం- అదేందో పెద్ద ఇదయినట్టు పేపరు ఎదవలు నా పేరు రాయటం... [illegible]ద్దు...సరే..పి.సి.ఆన్ చేసి చెప్పండి-మన జాన్సీ [illegible]టర్స్ పేర ఏం అవుతూ వుండాయి? ఎవురికి ఎంతివ్వాల?..ఎందది క్లియ్యర్‌గా, డెఫినెట్లీగా జెప్పండి...సెంటి




కుర్రవెధవల్లో ఈ నామేశ్వర్రావు చేసే గొడవ అంతా ఇంతా కాదు, నానా యాగీ చేస్తాడు...తప్పు నామేశ్వర్రావుదో, యూనియన్ వెధవల్దో ఇదమిద్ధంగా తేలటంలేదు. తీరా చూస్తే యూనియన్ తప్పు కనబడదు, నామేశ్వర్రావు ముఖమూ తప్పు చేస్తున్నట్టు కనబడదు ఎంచేతో" అని రామ్మూర్తి వివరించబోయాడు.

"యేయ్..ఏందయ్యా సామీ?? ఒక్క ముక్కలో చెప్పలే వేందయ్యె? కొనాకులు నవల్తా-ఏందది? యూనియన్‌కి ఏం గావాలంట? నామేస్సర్రావుకి ఏంగావాలంట? గిజర్ ఆన్ జెయ్యండ్రా...ఎవుడక్కడా?"- అరిచారు నాయుడు.

"నువ్వూరు కోవయ్యా బాబూ...ఊరక..ఏంది? నేజెప్తా ఇనండి బాబాయ్..ఝూన్సీ ఇండస్ట్రీ సిక్కులో పద్దదీ...జీతాలిస్తన్నాం గదా...మా చేర్మన్ పేరు జెప్పుకొని

"ముద్దొస్తే ముద్దెట్టుకోవయ్యా- నీమూతే రంగవుమెంట్లు సినిమా యవ్వారాలొద్దు...ముందే జెప్తున్నా." అని నాయుడుగారు బాత్‌రూంలోకి వెళ్లబోయి, ఆగి మెట్లు దిగి స్విమ్మింగ్ పూల్లోకి దిగారు-చెర్లోకి గేదె దిగినట్టు...పులిగోరు చైను, వెంకటేశ్వరస్వామి చైనూ గట్టుమీద విసిరేసినట్టు పడేశారు.వాటి పక్కనే వున్న సెల్యులార్ ఫోన్ అందుకున్నారు నాయుడుగారు...

"ఎవురూ? బోసా....బాగుండావా?...అమ్మాజీ ఏడుంది?...బాగుండాదా? సరేగాని ఈ నామేస్సర్రావు నాయాల్ని ఇప్పుణ్ణించి బెంగుళూర్లో చమ్రియా, కల్యాణీ సంగచ్చూస్కోమని నే జెప్పొన్నన్జెప్పు...ఆ? అది..ఆవుంతునా...రేపు లెగిసీ లెగంగనే ఆడ ఆడు గుర్రాల కాడుండి ఆటి ఎకౌంట్స్ జూడాల, నువ్వేమో బొంగులోది యూనియన్ ఎదవల మీద కేసెయ్యి....ఏవన ఏందయ్యా..

## భయమేల 'ప్రభో'

"ముక్కాలా...ముక్కాబులా...లైలా....ఓ లైలా..." అంటూ డ్యాన్స్ చేసిన మొన్నటి 'ప్రేమికుడు' ప్రభుదేవాకు పెళ్లయింది. అది నిన్నటి వార్త. ఈ తమిళ 'కాదలన్', తెలుగు 'ప్రేమికుడు' ఇప్పుడు ఇంగ్లీష్ టైటిల్ పెట్టుకున్న తమిళ, తెలుగు చిత్రం 'లవ్‌బర్డ్స్'లో కథానాయకుడు. ఇది నేటి వార్త. మొన్న,నిన్న,నేడు అతనే సెన్సేషనల్ డ్యాన్సర్. మైఖేల్ జాక్సన్ మతిపోయేలా...అతని




తో కలసి డ్యాన్స్ చేయాలన్నది ప్రభుదేవా చిరకాల వాంఛ. అది సరే! అసలు విషయం ఏంటంటే ...హీరోయిన్‌కు క్లోజ్‌గా నిలబడి ఫోటో ఫోజులిమ్మంటే ఇంత 'లావు' డ్యాన్సర్‌కు చిరు చెమట్లు పట్టేస్తాయట. ఇటీవల కొందరు ఫ్రీలాన్స్ ఫోటోగ్రాఫర్స్, బాలీవుడ్ తార శిల్పాశెట్టికి అతి చేరువగా నిలబడితే ఫోటోలు తీసుకుంటామన్నారట. ప్రభుదేవా ఫోజైతే ఇచ్చాడు కానీ, తర్వాత చెమట్లు పట్టాయని చూసిన వారి కథనం. ఇది ముందు నుంచి వున్న భయమా! కొత్తభార్య భయమా!?'నగ్మా' ఏమనుకుంటుందోనన్న బెంగా? ఇది బొంబాయి 'గాసిప్'ల ప్రశ్నావళి.

ఎర్రిమొగమా? ...అదే...దేశంలో ట్రేడ్ యూనియన్ గాళ్లందరు లేబరు సన్నాసులకి డబ్బులిప్పంచటం చేత గాక రాజకీయాల్లో చేరి సుకంగా వుంటాకి ఆళ్లకి సాయం చేసి పెట్టే నాసిరకం యాక్టూ లేదూ? ఐడియాక్టు ...దానియవ్వారం కింద ఇరికించు... ఒక్కోడికి కేసు తేలేసరికి వందేళ్లు అవుతయి. సస్తారు యదవలు" అని ఒక్క బూతు లేకుండా ప్రశాంతంగా మాట్లాడి నీళ్లలో ఈదారు.

జలకాలాడి వచ్చిన నాయుడిగారి చంకలకు మస్క్‌స్ప్రే చల్లగా తగిలింది..అప్పుడు గదిలోకి నాగమల్లేస్సర్రావు వచ్చాడు.."బాబాయ్ రమాదేవి, జానీ వచ్చుండారు" అని కబురు చెప్పారు. నాగమల్లేశ్వర్రావు నాయుడుగారి కారు డ్రైవరు..కానీ 'షడ్డకుడి వరస.

"సచ్చాం..నేను రానుగానీ నువ్వు పొయ్యి ఏం చెప్తావంటే...ఆ..ఆ.. ఇప్పుడు తెలుగు పిచ్చర్లన్నీ ఫ్లాపయినయ్యి, పెద్ద హీరోలకంటె చిన్న హీరోలయే ఎక్కువ ఆడతన్నయ్యి, మనోళ్లయ్యుండి సెల్లెలు యేషా[illegible]య్యటం ఆయమ్మాయికి రేపులు సీను పెట్టటం[illegible]ఎంతుకూ అన్నారూ, మరీ కావాలంటే కన్నడ పిచ్చర్లో ఇప్పిస్తారంట అని ఏదో చెప్పి పంపియ్యి." ఆయన నోటికి నాగమల్లేస్సర్రావు కింగ్‌ప్రాన్ ముక్క స్పూన్‌తో అందించాడు...నాయుడుగారు అది నవుల్తూ ..." సరే..పొ్రాయాపో..." అని దీవించారు. నాగమల్లేస్సర్రావు-బాబాయ్‌గారి పాదాలని ఓసారి తాకి వెళ్లిపోయాడు. ఎదురుగా రామ్మూర్తి, కృశ్చేవ్




కనిపించారు.

"పాపం..పిచ్చోడుగాని..మంచోడు.." అని ముచ్చట వ్యక్తంచేశారు నాయుడుగారు.


"ఆ..ఏందిలే బాబాయ్..నీ మీనే ఇన్‌కంటాక్సు రెయిడ్ చెయ్యమని ఫోన్ జేసినోణ్ణి...సర్లే బాబాయ్...నీ కందరూ మంచోళ్లే" అని ప్రేమగా వివరం చెప్పాడు కృశ్చేవ్.

"కృచ్చేవా....నామలేస్సర్రావు సంగతి నాకు తెలవకనా? పోన్లే...ఎవుడూ ఏందినకుండా పన్లు జేస్తారంటయ్యా? తిన్నంత తినకపోతే మన్ని నమ్మడు..ఎక్కువదింటే కక్కుతాడు.."అని పూర్తి చేసేముందు గానే మూర్తి అడ్డుపడ్డాడు.

"కానీ బొత్తిగా ఇన్‌కమ్‌టాక్స్ వాళ్లని రెయిడ్ చెయ్యమని స్వయంగా మీవాడే ఫోన్ చెయ్యడం బావులేదండి నా మటుకు నాకు" అన్నారు రామ్మూర్తి కొంచెం మురిపెంగా.

"సర్లెండీ...ఆడేడెకి పోతాడు? ఫిలిమ్ లాబ్‌లో ఆడి పిచ్చెర్ డబ్బాలుండాయి...ఆడు మా వోడైనా సరే డబ్బు కట్టినాకా డబ్బాలియ్యమని లేబోళ్లకి ఫోన్ చేపించా...ఆడకి సాల్లే? ఆడికి డబ్బు లేడియ్యి? ఆరిపోయినోడు గదా...అదీ..ఆ ...అసలు

## పదవ్యూహం-2



ఆధారాలు:

అడ్డం:

1.దేవుడిచ్చే వరంకాదు, స్వంతవరమే-చతుర్విద వివాహాలలో ఒకటి(5)

4."కనవా మూర'-సరిదిద్దితే కోతుల గుంపు(5)

7. పంచతంత్రం అనువదించిన ఆయన బిరుదు నామంతో కూడిన మంచి బియ్యం రకం(3)

9. బాలకుడి బాడిలేదు(2)

11.ఆర్యజాతి కానిది(5)

12. పాతవే-అందులో మధ్య లోపిస్తే పాతికవంతే(2)

13. అహహ! ఎదురు తిరిగింది(3)

15.ప్రచండమార్కులు-మార్కులు ఇవ్వకు(3)

16.అప్పుడప్పుడు అనడానికి ...తడపా'అంటారు(3)

17.వీరనారి యధాతథంగా ఎదురు తిరిగింది(4)

19 కర్ణాటక-తమిళనాడుల మధ్య వివాదాస్పదమైన నదిలో-ఎదురు తిరిగింది(4)

20. రోగ పీడితుడు-ప్రారంభంలో అటు ఇటు అయిన రష్యా చక్రవర్తి(5)

21. సుధా! ముడుచుకో విరులు-అనడంలో ఒక పురాణ పురుషుడు(4)

23."....రాజశ్రీ. శ్రీవారికి " అని పాతకాలపు పడతులు భర్తలను ఉద్దేశించి లేఖలు రాసే వారు -చక్రవర్తి(4)

26.సాగిన మౌని(3)

27.ప్రణయం కాదు ఓంకారం(3)

29. సింధియా-కు మొదట తలకట్టుపెడితే రాజీయా?(3)

30. బాలుడు చివరలేదు(2)

31. ఫుట్‌ప్రింట్స్(5)

32.కాపలా వాడు-వాడులా లేదు(2)

34.వానలు సరిదిద్దితే బ్రహ్మనా?(3)

36.హ్యూమన్ టచ్-దైవ స్పర్శకాదు(5)

37.పోలీసుల చేతుల్లోని కర్రలభీతి(5)

నిలువు:

1.సంగీత లహరి వలెనే స్వరాల ప్రవాహం(5)

2.బృందావనంలో విష్ణుభక్తురాలు లేదు(2)

3. ప్రణామము-అనడంలో రెండవచోట నోరు తిరుగక పోవడంతో మొత్తం తలక్రిందులైంది(4)

4.వారి యొక్కజాడ-విభక్తి ప్రత్యయం అక్కరలేదు(4)

5.సర్వభ్రాంతి కలిగించేది(2)

6.కావేరి పాక-సరిజేస్తే కర్రీలో వేసే పత్రమా?(5)

8. సోలార్ అండ్ లూనార్ ఎక్లిప్సెస్(9)

10.సూడో ఇంటలెక్చువల్స్(7)

12."....ప్రణయ సుధా గీతికా" శ్రీశ్రీ గారి ఒక ప్రసిద్ధమైన సినిమాపాట(7)

14. సగమా సొరుగు(2)

16.అనాకారి ఆద్యంతాలు శత్రువు(2)

18.వీరవరుడు-రవరాలి పోయినా పరాక్రమవంతుడు(3)

19.మడుగులోతా?-అందులో తాగ వలదులే(3)

21.కుసుమ బాణమా?-అందులో చెడు తొలగినా అదే(5)

22.మౌనంగా వుండే రుషి(2)

24.ఆహా! సంతోషం అనడంలోనే నవ్వు(2)

25.గెలుపు ఓటమి(5)

27.ప్రదర్శన-తొలిసగం సరిగా వుంది.-మలిసగం మెలి తిరిగింది(4)

28.లావాద్రవం-అడుగునుండీ పైకి ఉబికింది(4)

33.అక్కమొగుడు(2)

35.మూగబాల-బాగలేకపోతే కార్నర్ చేరింది(2)

సంగతేంది?" అన్నారు బాబా పటానికి నమస్కరిస్తూ.

"యూనియన్ నా కొడుకులుకి-అదే లేబరు ఎదవలకి రెండు లక్షలు ఇయ్యాల్సొస్తది..మూడు లక్షలు అమ్మాజీ బ్యూటీ కాంటెస్టులు, సినిమా యవ్వారాలని...ఓటళ్ల కర్సయింది...దివిసీమ వరదల్లో జనాలకి ఇస్తాం అని చెప్పాంగా...ఆ డబ్బులుండాయి..అయ్యి అమ్మాజీకిస్తే ఆమెగారు మన్నీ వొదులుద్ధి బాబాయ్..."అని లెక్కతేల్చాడు కృశ్చేవ్..

"నీ...యంకమ్మ...ప్చ...అదిగాదు గానీ, ఆయమ్మాయిని కన్నడ యూనివర్సిటీలో డాన్స్ డిపార్ట్‌మెంటో, బొంగో పెట్టించి దానికి గైడో పాడో ప్రొఫెసరో చేపిద్దాం...ఆడెవడూ సన్మానాలు చేసి సావనీర్లో ఏసి మిద్దెలు గట్టేవోడు...ఆణ్ణి, ఆ కల్చెరు సెక్రట్రీగాణ్ణి లాక్కొచ్చి ఆయమ్మాయికి సన్మానవో విందో చేస్తే పోద్ది...ఏం?" అని అనుమానం నటించారు నాయుడుగారు.

"మంచిదే" అన్నారు మూర్తి.

"కృచ్చెవా...ఇంతవరకు ఏ నాయులుకీ నా కాడ కెదురొచ్చి డబ్బుగావాలని అడిగిన దమ్ముల్లేవు..మన పెద్ద ఓటళ్ల అకౌంటెంట్లకేలేదు...ఈళ్లేంది బొంగు? ఎదవ యూనియన్ నాయాళ్లు తలా వక వందిస్తాం తీస్కోని జల్సా చేసుకోమను...లేదా జాన్సీ ఇండస్ట్రీ లేదు బొంగూ లేదు..మూసెయ్యండి...ఎక్కువ తక్కువ వాగితే మన సిమ్మెంటు ఇండస్ట్రీలో ఈళ్లని కేంటిన్ నడుపుకోమని...కాస్త ఇదిగా జెప్పండి." అని మార్గాంతరం చెప్పారు నాయుడు.




"కానీ మన ముప్పయి తొమ్మిది ఇండస్ట్రీలకీ, ఇక్కడ ప్రింటింగ్ లేబరు..అదే...'చిబ్బంది'గాళ్లకీ తేడా వుండుద్ది బాబాయ్... ఈళ్ల రూల్సులు వేరు.."అని కృశ్చేవ్ సవరించబోయాడు.

"కృచ్చెవా..నీ... రూల్సు లెవ్వు, బొంగు లెవ్వు...గవర్నమెంటు, ఆఫీసర్లు, బొంగూ? ఏందిది? ఎవుడయ్యా సావీ? ప్రతి నాయాలుకి ఇచ్చెయ్యి ఇస్తున్నాంగా? పోలీసు లేదు, కలెక్ట్రూలేదు, పిఎఫ్పోళ్లు లేరు, ఎమ్మెల్యేలు, మంత్రులూ బొంగూ లేరు...అందరికీ అడిగినియ్యి, అడగనియ్యి ఇస్తానేవుండాం..బెనర్జీకి ఫోను కలుపు...మన ప్రింటర్స్ కంపెనీయి, మద్రాసులో ఐదు ట్రాలర్లయీ డాక్యుమెంట్లూ, బాలెన్స్ షీట్లూ మార్చిపార్నాకండి...దీని దెబ్బతో ముప్పయి కంపెనీలు సిక్కుల్లో వుండాయని బ్యాంకు నాయాళ్లని అదర్నాకి ఆడ పార్టీల ఫండు ఏసి, ఈడ బేంకుల్లో తిమ్మారెడ్డిగాడి 'వైటు' డిపాజిట్లు చేపించి కొత్త కంపెనీ కాయితాలు చేసి లోన్లు అడగండి...నాయాల్ది పబ్లిక్ ఇష్యూకి రొయ్యేల సెరువులు, సెల్యులాయిడు మేకింగ్ యూనిట్లకి పెట్టండి..ఎల్లుండి తిమ్మారెడ్డిగారు రెవిన్యూ మినిస్టు అవుతున్నారు. ...నా యవ్వారాల్లో నే సస్తా వుండారా నాయినా ప్రింటింగ్ కంపెనీ ఛెత్తా కాని గొడవ నువు జూస్కోరా నాయినా అని అశ్వనీదత్తు గాడికి, అజేబాబుకి చెప్పా. కానీ ఈ నామేస్సరావుకి అంటగట్టారు..మధ్యలో ఈ యూనియనేంది-బొంగు..నన్ను మరీ అంత లోకువ జేస్తే ఎట్టా?" అని చిరాకు పడ్డారు నాయుడు.

"అవునండి...చక్కని పుస్తకాలు ముద్రించి కాస్తంత ఆహ్లాదాన్నిస్తూ ప్రజలకింత మంచి చేస్తున్నారని స్పృహ లేకుండా సిబ్బంది మిమ్మల్ని ఇలా ఇబ్బంది పెట్టటం అనేది..." అంటూ మూర్తి ముక్తాయింపు ఇవ్వబోయారు.

"ఏందండీ బాబు? పత్రికల్లో ఎడిటోరియలా? ఉపన్యాసవా?..ఇయ్యన్నీ నాకు చెప్పొద్దు.ఎళ్లి ఆ ఎదవలకి చెప్పండి...ఆ..నేను సింగపూరు, ఇజ్రాయిలూ పోవట్లే...టిక్కెట్లు కేన్సిల్ చేపించండి..పతినెలా టికెట్ కేన్సిల్‌కే డబ్బులవతావుంటే మీరేంటి? ఆళ్లకి అదియ్యాల, ఈళ్లకి ఇదియ్యాలంటూ?.."అని చెప్పబోయారు నాయుడు.

"బాబాయ్...సింగపూర్‌నుంచి 'ఫాక్స్' ఇది..." అని కృశ్చేవ్ కాయితం ఇచ్చాడు.నాయుడుగారు చదివి చికెన్ సిక్స్‌టీ ఫైవ్‌ని చూసినట్టు చూశారు...మన కంప్యూటర్ ఏజెన్సీలో కంప్యూటర్లకి కొత్త చిప్స్ వచ్చినయ్యి. వర్చువల్ ఇమేజయ్యి, టచ్చి స్క్రీన్ కంప్యూటర్లు వచ్చినయ్యట. ఆటిని, బీటాకం, డిజిటలు, త్రీడీ లెన్సులు అయ్యన్నీ హైద్రాబాద్‌లో మన గెస్టు హౌజ్‌లో పెట్టించండి...సింగపూరు డెలిగేట్లూ, సెంట్రల్ ఇండస్ట్రీ మంత్రిగారు [illegible]త్తారు.. టెక్నోపార్కు బోర్డు రాపించి, రిజిస్ట్రీ కాయితాలు బొంగూ అన్నీ చెయ్యండి పొండి...ఆప్టిక్‌లెన్స్ ఏజెంట్లు మళ్లీ కమీషనడిగితే అయ్యి కేన్సిల్ జెయ్యండి..ఇచ్చిన శాంపిల్సు అమ్మి పార్నాకినాం గదా...ఏడబోతారు పిచ్చోళ్లు..ఆళ్లని టెక్నో పార్కుకి రమ్మనండి ఆడ మాట్లాడతా... ఆ..అన్నట్లు ఈ టెక్నోపార్క్‌నే ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ప్రాసెస్, షోరూమ్ ట్రెయినింగు బొంగు అన్జెప్పి మినిస్టు దగ్గర్నుంచీ అటు లైసెన్స్ పని, ఇటు సబ్సిడీ, ఆపైన ఇండస్ట్రియల్, ఫెసిలిటీ లోన్లు లాగించండి...కాయితాల్దెస్తే సంతకం జేస్తా." అని హిత బోధ చేశారు నాయుడుగారు.

కృశ్చేవ్, మూర్తి నమస్కరించి వెళ్లారు..

నాయుడుగారు కార్డ్‌లెస్ ఫోను అందుకు[illegible]న్నారు.."ఇదో ఎవురూ...ఎంగట్రావా?..ఎంగట్రావ్ మన కృశ్చేవ్‌గాడు, రామ్మూర్తిగాడూ ఆటోనగర్లో కారు బాడీ బిల్డింగ్ పెట్టారని తెల్సింది, ఆ...హైద్రాబాద్‌లో ఐదు కోళ్ల ఫారాలు, ఒక ద్రాక్షతోట చేస్తావుండారని తెల్సింది...ఆ...మన హార్టికల్చెర్ కుర్రోళ్లనీ ఓ సారి అటుపొయ్యి కతేందో కనుక్కోమను..పని ఫస్టు గుండాల. మా ఇద్దరు ఎదవల సంగతి ఓ కన్నేసి వుంచు...ఆ..మన ప్రింటింగ్ ఇండస్ట్రీ ఎంప్లాయిీస్ నాయాళ్లు నా గురించి ఏంటన్నారు? ఓ పన్జెయ్..మన ఎంగటరత్నాన్ని పంపియ్యి..ఎంతుకంటే రాడికల్ ఎదవలు, సిపిఅయ్యోళ్లూ యమ్మెళ్లూ..ఆరెస్సెస్సోళ్లు వుండారట..కాస్త లెనిన్‌బాబుకి పోన్జేసి డిఐజిగారికి ఊరక అట్ట చెవిన ఎయ్...అదే..ఈ ఎంప్లాయిస్‌లో అడ్డవైనోళ్లుండారు...అల్లరిజేస్తే నామర్దాగా వుండుద్ది..మనకి..అంతుకు సరేనా...ఆ....ఏంది...బ్రమ్మాజీ ఎ

## రోజా మధు 'తారట్లాట'

"అర్హతను బట్టి అవకాశాలుంటాయి. పరుగులుతీసి సాధించేదేమీ లేదు" అంటోంది 'రోజా' కథానాయిక మధుబాల. మణిరత్నం మాయాజాలం 'రోజా' చిత్రంలో చక్కటి, చిక్కటి నటనతో భారతీయ సినీ ప్రేక్షకుల దృష్టిలో పడ్డ మధు ఈ మధ్య దక్షిణాది సినిమాల్లోనూ పెద్దగా నటించట్లేదు. పోనీ, ఊపేస్తోందా అంటే అదీ లేదు. మధు నటించిన మరో తమిళ-తెలుగు చిత్రం 'జెంటిల్‌మన్' కూడా సూపర్‌హిట్ సినిమానే. ఇక్కడే వుంటే ఈ అమ్మణ్ణికి అవకా



శాలు బోలెడు వచ్చేవేమో. ఈ దక్షిణాదితారకు బాలీవుడ్ అవకాశాలపైనే మక్కువ ఎక్కువనిపిస్తోంది. అందుకే అక్కడే 'తార'ట్లాడుతోంది.మిథున్ చక్రవర్తి ఇప్పుడు మధుబాలకు హీరోనట. సినిమాల్లోనే సుమా! ఆయనతో నటించటం ఎంత హాపీనో అని ఫీలైపోతోంది. వారిద్దరి సినిమాలు 'హిట్స్'కూడానట. 'రోజా'తార హాజరయ్యే పార్టీలు ఎక్కువ. బోయ్ ఫ్రెండ్సూ ఎక్కువే. ఇంకేముంది ముంబాయి సినీ జగత్తులో మధుబాల 'ప్రేమ్ కా కహానీ'లు బోలెడు వినిపించబోతోందన్నమాటా?!

వంటన్నారు? ..టివి స్టూడియో పెట్టుకోమను...నేవుం డాగా... నువ్వుగూడా మొగమాట పడవాక ఏం గావాల్నా అడుగు...ఇస్త..." అని అప్పటికి సమస్యల్ని పరిష్కరించారు నాయుడుగారు.

ఆ మధుర క్షణంలో నాయుడుగారమ్మాయి నటాషా బుజ్జిపిల్లి పిల్లను ఎత్తుకుని ముద్దాడుతూ వచ్చింది. నటీషా గత సోవియట్ రష్యాలో మెడిసిన్ అనేక సంవత్సరాలు చదివి కారణాంతరాలచేత చదువు పూర్తి కాక పోవడంతో చిరాకేసి విజయవాడ వచ్చేసింది.

"డాడీ, వాటేపిటీ? యులుక్ డిస్టర్బ్‌డ్"

"అవునమ్మా తల్లీ..దీస్ రాస్కెల్స్, అదే అవర్ జాన్సీ ప్రింటర్స్ రౌడీస్ ఆర్ నాట్ ఎటాల్ హియరింగు వాట్ ఇ టోల్డు టుదెమ్. దట్ వర్కర్స్ ఆర్ టేకింగ్ టూ థౌజండ్ సాలరీస్, ఎగైన్ ఆస్కింగ్ డిఏ నాన్సెన్స్ ఎగస్ట్రా దిస్ తింగ్. వై? ఐడోంట్ పే టు దెమ్.." అని ధారాళంగా సంభాషించారు.

"పోన్లే డాడీ మనకున్న ఇండస్ట్రీల్లో ఒక్క ప్రింటర్స్ మేనేజ్‌చైడం కష్టమైందా?" అంది నటాషా ముద్దుగా.

"ఔను..యదవది సిక్కు ఇండస్ట్రీగదా. మన లాభాలు తగ్గినయ్యి. ఎదురు డబ్బు ఎంతుకు పెట్టాలా? అదీ నే జెప్పేది"

"ఐతే వర్కర్ల తప్పు, ప్రూఫ్ రీడర్ల తప్పు ఏవుంది? ఎన్నో పుస్తకాలు ప్రింట్ చేసి లాభాలు తెచ్చుకున్నాం. పబ్లిషర్‌గా ఢిల్లీలో నీకు అవార్డులొచ్చినయి, ఇప్పుడేవుం ది-టీవి, సినిమాల దెబ్బకి నవలలు అమ్ముడు పోవడం లేదు. పైగా ఇదివరకి మనం అన్ని నవళ్ల ఏసేం. ఇప్పుడు ఉత్త రామాయణం ఒక్కటే ప్రింట్ యేస్తన్నాం. కనీసం సినిమా పోస్టర్లు ప్రింట్‌చైట్లా. మరి లాభాలు తగ్గావా? అది మన పాలసీ తప్పు. అందుకే లాభాలు తగ్గినయ్యి...దానికి వర్కర్సు తప్పేంది? ఆళ్లగ్గావాల్సినయ్యి ఆళ్లు అడుగుతారు..."

"నువ్వూరుకోవమ్మా తల్లీ..బోడి కంపెనీ మూసి పార్నూకుతా గాని ఎదవలకి డబ్బెందుకియ్యాల? ఎన్ని గుండెల్లేకపోతే నన్ను డబ్బడుగుతారు!"

"నాకెందుగ్గాని, కెనడా నుంచీ కారు ప్లయిట్లో వచ్చిందంట..కాయితాలు ఇప్పిచ్చి, చెక్ పంపించి, ఇడిపించండి డాడీ"

"నువ్వుండవమ్మా అయ్యన్నీ ఏడవుతాయి నాతో? చినబాబుని, రవిగాణ్ణి పంపిచ్చుకో" అని నాయుడుగారు కదిలారు.

బ్రేక్‌ఫాస్ట్ అవుతుండగా పెదబాబు, బాబూరావుల నుంచీ అరడజను ఫోన్లొచ్చాయి, ఐదారు కాయితాలు, విజిటింగ్ కార్డులూ ఆయన చేతికొచ్చాయి..అరడజను బ్యాంకు కార్డులకోసం, వైట్ డిపాజిట్లకోసం సిఫార్సులయ్యాయి, డజను సంతకాలు చేసి కారెక్కబోయారు నాయుడుగారు...ఒకటి రెండు బ్రీఫ్ కేసులు కారు సీట్లోకి చేరాయి. ఒకరిద్దరు ఆయన చెవిలో ఏదో చెప్పారు. చెప్పి కారు తలుపు తీశారు..అప్పుడు ఇద్దరు మధ్య వయస్కులు వచ్చి నాయుడుకి నమస్కరించి నిలబడ్డారు. వాళ్లెవరో తెలిసినా సరే నాయుడుగారి పవిత్రమైన అహం హెచ్చరించడం చేత ఆయన గంభీరంగా ఎటో చూస్తూ "ఎవురు? ఏంగావాల?"వ అనడిగారు.

ఇద్దరూ పేర్లు చెప్పారు. "జాన్సీ ప్రింటర్స్ సిబ్బందిమి" అని చెప్పారు.

"ఐతే ఏంటి? నేను ముందు నించీ చెప్తావుండా- దీని లాభాల్లేవ్వురా నాయిన్లారా, మూసి పార్నూకుతా అని నేను ఓ పక్క అంటావుంటే మీరేంది డియ్యేలు, బొంగు అంటారు? జీతాలంటే ఎట్టో చూస్తా. ఏంది? అసలు ఇదంతా వొద్దు. మీ సర్వీసుని బట్టి తలా వంద ఎగస్ట్రా ఇస్తా..పొయ్యి ఏణ్ణయినా చూస్కోండి కంపెనీ మూసి పార్నూకుతా"-బుసకొట్టడం ఆరంభించారు నాయుడు.

"ఇప్పుడు మేం డిఎలు అడగట్లేదండి. మేవేం సమ్మె చేయటంలేదు. కానీ కంపెనీ మూసెయ్యద్దని కోరటానికి వచ్చాం సార్. మీకు విదేశాల్లో కాంట్రాక్టులు, బ్యాంకు రుణాలు,ఆస్తులు కంపెనీ వల్లే వచ్చాయి. మన కంపెనీ లాభాలు పెట్టి ట్రాలర్స్ కొంటూ ఒక కేవలం బుక్ ఎకౌంట్స్‌లో లాభం కనిపించలేదని, గతంలో లాభాల సంగతి వదిలేసి మా మీద కోపం చేసుకోరాదని కోరుతున్నాం" అన్నాడు యూనియన్ మనిషి.

"నువ్వెవుడయ్యా నన్ను నా కంపెనీ మూసుకోవాక అని చెప్పటానికి?"

" ఐతె మా వర్కర్లకి రావలసింది ఇచ్చి మూసెయ్యండి మరి"

"అంటే ఏంది? నువ్వు మూసెయ్యమని చెప్తాకి వచ్చావన్నమాట! ఆహా...అంతకొమ్ములొచ్చినయ్యా?..సరే..కంపెనీ మూస్త...మీకు మాత్రం మూస్తన్నంతుకు వందరూపాయలిస్తా..ఇష్టం వుండావోళ్లు తీస్కోండి..లేనోళ్లు కోర్టుకి పోండి.. ఆణ్ణే తేలుస్తా..పోండి." అని నాయుడు కార్లో కూచుంటూ..."ఓయ్ రాగవేంద్రా ఈళ్లక్కాస్త బోజనాల సంగతి చూసి పంపండి. ఎండనబడి పోతారు..పొయ్యి ఆడ నన్ను తిడతారు" అని పురమాయించారు. కారు మెత్తగా కదిలింది.

కారు మలుపు తిరగ్గానే నాయుడుగారి ఆలోచనలూ ఓ మలుపు తిరిగాయి. సెల్యులార్ తీశారు. "రేయ్ ..గోపీ...పెదబాబు వుండాడా?..ఆ ...ఇవ్వు...పెదబాబా..రేయ్ నాయనా నువ్వా మన బాబూరావూ బొయ్యి మన ప్రింటర్స్ కంపెనియ్యి కాయితాలు బెంగుళూరు పంపించండి. దాని మేనేజరుగాడితో చెప్పి రేపు రాత్రిలోగా కంపెనీకి తాళం ఏపించు. ఆ? .. లాయరా బొంగా..నే చెప్పినట్టు చెయ్యి.. నాయాళ్లకి రోగం కుదరాల్లే నీకు తెలవదు" అని ముక్తాయింపు ఇచ్చారు. మరో నెంబరు నొక్కారు. " ఎవురూ- ఆ సుబ్బారాయుడా? ..ఆ బాబూ..ప్రింటర్స్ దానికి తాళం ఎయ్యమన్నా...ఐతే ఆళ్లే ముందు కోర్టుకెళ్లినా, గవర్నమెంటు గొడవ జేసినా పర్లేదా?..ఆ?.. ఆ..సరెయితె తాళం పెట్టండి...కాస్త జాగర్త నాయనా..అన్నీ చూసుకో" అని ఆదేశించారు.

ఆకాశం మీద నీలి మబ్బులు కొన్ని బండలు దొర్లుతున్న చప్పుడు చేస్తూ ఏకం అవుతున్నాయి....ఈదురుగాలి...కొన్ని ఎండుటాకులు గాల్లో అల్లల్లాడుతున్నాయి.

*****

లేలేత సూర్యకిరణాలు ఝాన్సీ పబ్లిషర్స్ అండ్ ప్రింటర్స్ కంపెనీ గేటుకి వున్న పెద్దతాళం కప్పమీద మెరిసి, అక్కడే స్టూలు మీద కునికి పాట్లు పడుతున్న సెక్యూరిటీ ముసలాడి మాసిన కాకీ దుస్తులమీద పద్దాయి. ఆపైన ఆ వెలుగు ఇవతలకి పాకి కంపెనీ మూసిన తలుపుల ముందు బారులు తీరిన సిఆర్‌పిల నెత్తిమీద ఇనుపబొచ్చెలపై మెరిసింది.

కరెంటు తీగల మీద పిట్టల్లా ప్రింటర్స్ ఉద్యోగులు వరసన రోడ్లమీద 'డౌన్ డౌన్'లు జపిస్తూ తిరిగారు. పేపర్లో వార్త, ప్రముఖుల సంతాపాలు, మైకుల్లో ట్రేడ్ యూనియన్‌ల ముచ్చటా అయింది...టెంట్లు,రోడ్డుమీద ట్రాఫిక్, అవసరార్థం 'ప్రదర్శన'ల గుంపు..... స్థానిక కళాకారులయిన రాజకీయ నాయకుల్లో చిన్నాపెద్దా హడావుడి నటించారు. సమస్తం సాయంత్రానికి ముగిసాయి.

*****

సెక్రటేరియట్ దగ్గర పోలీసులు ఝాన్సీ పబ్లిషర్స్

## అక్షయ్ ప్రేమ 'రేఖ'

'చిత్రములే చిత్రతార మతుల్...గతుల్...' అనుకోవాల్సిందే! పాపులారిటీ కోసం,ప్రచారంలో వుండటంకోసం తారలే స్వకల్పిత కథలను సృష్టిస్తుంటారు. కొండొకచో రోజుకో ప్రేమకథ నడిపిస్తూ వార్తల్లో తళుక్కు తారలవుతుంటారు. 'మాకోమాన్' కాకుంటే కండలు తిరిగిన హిందీ హీరో అక్షయ్‌కుమార్‌ది 'రోజుకో ప్రేమికురాలు' జా



తకమట. మరీ గాసిప్‌లో ఘాటుకోసం హిందీ సినిమా పత్రికలు అలా హైరానా పడుతున్నా మొత్తానికి అక్షయ్‌గారూ ప్లేబోయ్. ప్రస్తుతం రవీనా టాండన్-అక్షయ్‌లు ప్రేమపక్షులని ఓపైపు వినిపిస్తుండగానే అక్షయ్ చెంత గత వైభవ దీప్తి (ఇప్పుడు కూడానట!) 'రేఖా'జీ అన్న పుకార్లు బాగా షికార్లు చేస్తున్నాయి. "ఏ అమ్మాయితోనైనా అంటే వూరుకుంటాను కానీ రేఖాజీలాంటి సీనియర్ నటితో నాపేరు ముద్రిస్తారా? ఇవన్నీ మా మధ్య మంచి సంబంధాన్ని చెడగొట్టడానికే కదా!"అని కండలు పొంగిస్తూ అక్షయ్‌జీ మండిపడుతున్నారట.

మూకను పక్కకి నెడుతుండగా కార్మిక మంత్రి కారు సెక్రటేరియట్‌లోకి జారింది. 'కార్మికశాఖ' మంత్రి గారి గది చల్లగా ముచ్చటగా ఉంది. గదిలో..కార్మికమంత్రి "యో... ఏందయా? పెద్దాయనకి ఏందయా నే జెప్పేది! ఆ?...సంపతావుండారు గదయ్యా! కిందల్నా ఏంది?.. ఈతూరి మెమోరాండం గోంగూరన్నారంటే మెట్టుతో ఇరగ్గొడతా... 'సెబీ'వోళ్లు తిట్టిరి, మీ దొంగ కంపెనీల షేర్ల సంగద్దెలిసిపాయె. సిక్కు వుండాయని కంపెనీల్ని ఎత్తుకోటం, లాభాలు చేస్కోటం, తాళాలు పెట్టటం, బ్యాంకుల్ని దోసేది, అదేందిరా నాయనా అంటే అడిగే నోడికి డబ్బులు ఇప్పిచ్చేసి, ఆడమడుసుల్ని తోలేది!! ఒక్క కంపెనీ పెట్టుకొని పది పొజిషన్లు, పవరూ దెచ్చుకునే దిన్నూ- ఈ పొద్దు కంపెనీ తాళాలు ఏసేదీ?.. ఏందయ్యా ఎనుం దోలకొచ్చేది పాలు పిండతా వుండేది- గొడ్డు పోతిందని ఇడిసి పెట్టేది...కుదర్దు..." అని మంత్రిగారు నాయుడుగారి మనిషి సుబ్బారాయుడితో నాయుడుగారి చరిత్రలో కొంతభాగం వివరించారు.

"ఏంలేదుసార్...మా కంపెనీ జెస్ట్ పదినెల్ల సెలవు పెట్టింది. అంతే...లాకవుట్ కాదు, క్లోజ్ చెయ్యటమూ లేదండీ...ఈ పదినెళ్ల సెలవుల్లో కంపెనీకి పెట్టుబడి తెచ్చి మళ్లీ నడుపుతామని అంటున్నాంగదా?" అని సవినయంగా నటించాడు సుబ్బారాయుడు. మధ్యలో మర్చిపోయినట్టు మళ్లీనటించి...

"సార్ పార్టీ ఫండ్ రిసీట్లు మాకు అందలేదని మా చేర్మన్ గారన్నారండీ..ఊరికే గుర్తు చేసానంతే సార్" అని కథకి ట్విస్ట్ ఇచ్చిన రచయితలా ఆనందించాడు సుబ్బారాయుడు.

"వార్నీ...సంపినావు గదయ్యా...ఆ సంగతి ముందే చెప్పద్దా! ఇంగపో" అని చిరునవ్వు నవ్వేరు మంత్రిగారు.

సుబ్బారాయుడు వెళ్లిన పది నిమిషాలకి ఝూన్సీ ప్రింటర్స్ సిబ్బంది ప్రతినిధులు వచ్చారు మంత్రిగారి దగ్గరకు. నమస్కరించారు.

"మీరు చెప్పేది తెలిసిందబ్బా...నే జేసేదేవుంది- అంతా పెద్దాయనే జూడాల..సరె..మీ కంపెనీ మూసెయటం ఇల్లీగలూ అని నా కండన పేపరోళ్లకి చెప్పినా గానీ ఇంక మీరు బోండి." అని శెలవిచ్చారు. దీనికి తగుమాత్రం చురక ఇచ్చారు "కంపెనీ మీ వల్ల మూత బళ్లేదులెండి. బయ్యం ఎందుకంట? ఐనా మీ చేర్మన్ని బాధపెట్టవాకండి...ఇండస్ట్రీ పెట్టటం ఈజీగాదయ్యా సావులూ...ఇంగబోండి." అని మంత్రిగారు మందహసించారు.

సంగతి సగం మాత్రమే మింగుడు పడ్డ ఉద్యోగులు నీరసంగా వెనక్కి తిరిగారు.

*****

ఝూన్సీ ప్రింటర్స్‌నుంచీ రమణారావు, విజయ రామారావు పాతపుస్తకాల వాసన కొట్టే విశాలమైన గదిలో పచ్చని దివ్య మొహాలు గల లాయర్లముందు సుఖాసీనులై వున్నారు. పది ఫోన్లు మాట్లాడి తీరిగ్గా ఇద్దరు లాయర్లు గోడమీద వాల్ పోస్టర్లను తినే ఆవుల్లాగా ముందుకి వంగారు.

"చూడండి..మీ కంపెనీకి ఆస్తులు లేవు-అని ప్రతి కాయితం రుజువు చేసే ఏర్పాటు జరిగింది. మూసివేత ఇల్లీగల్ అని నిరూపణ జరిగితే మీ మేనేజ్‌మెంట్‌కి ఒరిగేదేంలేదు. ఇక ఐడియాక్ట్ అనగా ట్రేడ్ యూనియన్లకి కాలక్షేపం ఇచ్చే బఠానీ ఎవరైనా నమలవచ్చు. ఇక కోర్టు క్రీడాస్థలం..ఏదో పిల్లలు గదాని చెప్తున్నా..వెళ్లి వేరే ఉద్యోగాలు వెతుక్కోండి..మరో సంగతి..మీ వాళ్లేదైనా ఇస్తే పుచ్చుకోండి. మొరాయించిన గుర్రాన్ని, డబ్బు ఎగ్గొట్టదలచిన యజమాన్ని మీరు వంచలేరు. నీళ్లు తాగించలేరు. ఇది జ్ఞానబోధవంటి చట్టపరమైన లొసుగు." పెద్దలాయరు తత్వం పలికారు.

"మమ్మల్ని ఏం చెయ్యమంటారు?" రమణారావు నసిగాడు.

"వెండితెరమీద మిగతా కథ చూడండి. అడవుల్లో పెద్దపులికి భౌద్ధం ఇప్పించి, దానిపాలు తీసుకురండి. కేసు గెలిపిస్తా." అన్నారు కుర్రలాయరు.

*****

భయంకరమైన చిట్టడవి- కాంక్రీటు వాసన...

తెల్లని గద్దలు, ఎర్రటి జబర్దస్తీ తోడేళ్లు, పచ్చటి హైనాలు, వనదేవత గుప్పెడు లవంగాలు నవుల్తున్న వాసన. లేగదూడకి పాలు ఇచ్చి వచ్చి నిలబడిన ఆవు కోర్టు కాయితాల్ని అఫిడవిట్లను తింటోంది- అచ్చం అధికార 'రిసీవర్'లా...వొళ్లు వంచి వెర్రి వెధల్లాగా 'పని చేసిన దినాల వేతనం' పాలధా కట్టింది. పులి భౌద్ధం వింటూ పాలిచ్చింది...ఇచ్చి...'భన్తే! భిక్కులయిన ఉద్యోగులు శ్రమణుల్లా వుండాల్సిందే. రావలసిన మొత్తాలంటూ అడగడం న్యాయ సమ్మతమైనా అది ఇచ్చేవారల మనోరథం కాజాలదు- అందరూ అంగుళీమానులు కారు సుగతుని మాట వినేందుకు-ఇకపోండి. కోర్టులో విజయం మీదే, కానీ, లాభం మాత్రం ఆశించకండి, ఫలితం యాజమాన్యం పొందుతుంది. ఇక్కడ తాంత్రిక విద్యలు ఫలించవు. నేనిక మొగల్రాజపురం గుహలో విశ్రమిస్తా. అని పెద్దపులి వెళ్లిపోయింది.

పాలున్న కలశాన్ని తీసుకుని రమణారావు, రామారావు సైకిల్‌మీద నగర ప్రవేశం చేశారు. అక్కడ లాయరు మిత్రుడు ఎదురయ్యాడు- "క్షమించండి.ఝూన్సీ ప్రింటర్స్ అనే పాము, ఉద్యోగులనే కప్ప, న్యాయమనే కర్రా క్షేమంగా వున్నాయి.చాయ్ ఇప్పించండి" అని జోకు వండినందుకు ఆనందించాడు

*****

## నిర్ణయాలు - నిద్రాభంగాలు


కర్నాటక - చాముండేశ్వరి భవన్‌లో మంత్రిగారు, నాయుడుగారు, ఇద్దరి కార్యదర్శులు - బయట నలుగురు గన్‌మెన్‌లు, ఇద్దరు ' బ్లాక్ కాట్ ' లు పిల్లుల్లాగ తిరుగుతున్నారు. మంత్రిగారి కార్యదర్శి బహు మర్యాదగా దగ్గాడు గ్లాసు అందుకుంటూ. ది అజెండా ఈస్ - ప్రైవేట్ మల్టీ పర్పస్ డామ్ ఆన్ ఇర్రెగ్యులర్ రివర్స్ ...

' ఒయ్యా సావీ - తెలుగులోగానీ సావీ ... ఇదేవన్నా నా పేషీనా ?... ఆ, రామనాయుడా గుళ్ల కమ్మ మినీడామ్, బకింగ్‌హామ్ మినీడామ్, వంశధార, న[illegible]వళి మధ్య మినీడామ్‌లు...ప్రైవేటురంగంలోనీకే [illegible]యి అయి చాలు.. ఎంఓయులు జేసినారా ? టెండర్లు సీల్ జెయ్యాల సావులారా - పాక్స్ జెస్తే - అంతే - అసెంబ్లీలో నవ్వతారు. నాత మునిరెడ్డి బాంబులు ఏస్తాడు - హహ్హా హ్రహ్హ్హ్హహో...అని మంత్రిగారు శ్లేష్మం గరగరలాడుతూ నవ్వారు.

"నే జెప్పాల్సింది, అడగాల్చిందీ మీరె అంటిరి - మీకు ఆర్డీఎక్స్ పవురంత పవురుంది"... అని అభినందించారు నాయుడుగారు.

"సరెగాని, ఎలక్షన్ టయంలో కాస్త మంచి పోష్టర్లు ఎయ్యాల, పార్టీ పన్లుండాయి.. అన్నీ దెల్చి ప్రింటింగ్ ఇండస్ట్రీ తాలం వేసేవేందయ్యా.. ఎయ్యి కోట్ల ఆస్తి, ఇన్నూరు చిన్నా పెద్దా కంపెనీలు.. ఎందియ్యా చినపిలగాడు మాదిరి అలిగి వర్కర్లమింద ఎగర్తా వుండావు, పిల్లకాయలు మీదేందయ్యా ఇదీ ? మూస్తే మూసినావు - పనోళ్లనిచ్చే పద్దగ్గరేంది సావీ పరవ తక్కవ పన్జేస్తావా ?" -

## నానా 'హంగామా'



"సినిమా చిత్రీకరణలో తారల జోక్యం పెరిగితే ఏమవుతుంది?"...కథ చెడి, దర్శకుడి మతి చెడి, నిర్మాత గగ్గోలుపడి, చిత్రం కాస్తా కొండెక్కేస్తుంది. ఇది నిజం..నిజం... అని ఇటు ప్రాంతీయ చిత్రాల వారు, అటు బాలీవుడ్ వారు (దర్శకులు, నిర్మాతలు) తెగ బాధపడిపోతున్నారు. తెలుగు సినిమా నిర్మాణంలో హీరోల జోక్యం పెరిగి, చిత్రాలు కాస్తా చిత్రవిచిత్రంగా తయారై, బాక్సాఫీసు దగ్గర బోల్తాకొట్టిన రుజువులు చాలా ఎక్కువే! దీనికి సంబంధించి హిందీ హిట్‌చిత్రం 'రాజా' వెనకో కథ వుంది. ఈ చిత్రంకోసం నానా పటేకర్‌ను తమ చిత్రంలో కావాలని ఏరికోరి తెచ్చుకున్నారు దర్శకుడు ఇంద్రకుమార్, నిర్మాత ధాకెరియాలు. నానా చేతిలో భారీమొత్తం( 25 లక్షలట) కూడా పెట్టారు. షూటింగ్ మొదలైంది. నానాలోని నటుడు కాస్త దర్శకుడైపోయి అడుగడుగునా షూటింగ్‌కు అంతరాయం కలిగించటం మొదలెట్టారట. ఆయనగారు స్క్రీన్‌ప్లే మార్పులు కూడా సూచించటం మొదలెట్టారు. తన షూటింగ్‌వున్నా లేకున్నా సెట్స్‌కు వచ్చేసి 'నానా' హంగామా చేస్తుండేసరికి ఒళ్లు మండిన దర్శక,నిర్మాతలు, ఓరోజు నానా ఇంటికెళ్లి 'బాబ్బాబు...మా సినిమానుంచి నువ్వీక తప్పుకో "అనేశారట. ఎంతయినా విలక్షణ నటుడు కదా! నిర్మాత,దర్శకుడు వద్దన్నా అడ్వాన్స్‌గా ఇచ్చిన డబ్బు మొత్తం వాపస్ చేసేశారట. రెండేళ్లక్రితం జరిగిన ఈ సంఘటన వెనుక నిజానిజాలు ఇప్పుడే వెలుగులోకి వచ్చాయి.

నే జెప్పాల్నంటయ్యా? అని మంత్రిగారు మంత్రోపదేశం చేశారు

" అయ్యేంగాదు లెండి.. ఆళ్లకిచ్చేదెంత, దాన్ని నడపటానికి ఎంతగావాల... లాబాల్లెవ్వని తిక్కరేగింది. మూసిసార్నేకే - ఎవుడో కొంటార్లెండి - వర్కర్ల డబ్బుదేంది - వంద ఎగస్ట్రా ఇస్తానంటే కొవ్వింది నాయాళ్లకి. నూటేభై ఇస్తాలెండి - ఏడబోతా ? - కోర్టుగానీండి " అని అచ్చం మనసులో మాటలాగే చెప్పారు..

" సాల్సాలు నా దగ్గిరేందియా లాభాల్లేవు అంటా వుండావు ! ఎందయ్యా ?.. గొంతు పడతావుందని ఐసుముక్కలు ఏస్కోటంలా.. సోడాచాలు.. చాలు.. మొన్న ఆస్ట్రేలియాబోతే... వద్దయ్యా సావీ అంటే ఐసేసారు. గొంతు ఇట్ట పాయె " అని మంత్రిగారు మెడమీద హాట్‌వాటర్ బాగ్ పెట్టుకున్నారు - గ్లాసు అందుకున్నారు.

డొం ఎడ్లబండిలా కాలం నింపాదిగా నడుస్తోంది. వందలాదిమంది ఉద్యోగులు రోడ్లెక్కారు, దారితప్పిన మేకపిల్లల్లా తలోదిక్కు అయ్యారు.. వందలమంది రకరకాల ఇతర ఉద్యోగాల్లోకి వెళ్ళారు. ఆర్నెల్లల్లోనే కోర్టు దగ్గరకొచ్చే ఉద్యోగుల సంఖ్య పదుల్లోకి జారింది. ఐదారొందల మందికి బతుకు కటికచీకట్లో పారేసుకున్నట్టయింది. కేసు నత్తలాగా దుర్గ కొండ ఎక్కతోంది మెల్లిగా.

xxxxx

హఠాత్తుగా ఎన్నికల పండగ ...రోజులొస్తున్నాయని ...శామిక అభివృద్ధి ... ఎడాపెడా ఘోరంగా మొదలయింది. ఆంధ్ర రాష్ట్ర వరిపంట కళ్లాలు రొయ్యేల చెరువులయ్యాయి. ఈ శుభసందర్భంలో బెజవాడ పటమటలో నాయుడుగారి భవనంలో మేడమీద చిన్న దిగులు - వాసన లేని పొగలా అల్లుకుంది

బాబూరావు, లెనిన్ బాబు నిశ్శబ్దంగా తలపట్టుకు కూర్చున్నారు. నిశ్చింతగా వున్నారు నాయుడుగారు.

" అదేందిరా సింగపూరు గురించి అంతవాగుతారు - మన ఇండియా వోళ్లు అంతమంది ఆడవున్న సంగతే చెప్పరు.. ఎటు జూసినా మన ఎదవల మొకాలే ఆడ.. అరే, ఏందా దిగులు మొకాలు ? ఏమైంది " అన్నారు నాయుడుగారు ఆదుర్దా అభినయిస్తూ.

" మన ఇరవై రొయ్యేల చెరువున్నీ ఇహన ఏం అవుతయ్యా ఏందో ?.. వందలమంది ఊళ్లల్లో వోళ్లు గొడవ జేస్తన్నారు. ఇద వరకట్లాగాదు. ఇప్పుడేంది దారి ? " అని లెనిన్ బాబు బెంగ వ్యక్తం చేసేరు.

" ఒక్క కిలోమీటరు గూడ అవతలికి పోయివుండరంట " అని దిగులు పడ్డారు బాబురావు.

" సరే .. కిలో మీటరు అవతల రొండొందలు గుడిసెలు ఏపియ్యంద్రా.. పది రిక్షాలు ఊరక ఇప్పిద్దాం, ఆడ తార్రోడ్డు ఏసేది, ఒపది పబ్లిక్ టాయిలెట్లు గట్టేది, నెలకో తడవ రెండు మూడు నెల్లు కిరసనాయిలు ఒకోడికి రెండు లీటర్లు ఊరకపోయించేది.. ఇహన ఆళ్లే మన సెరువకి దూరంగా ఆడకిబోతారు - ఆళ్లే సెరువులకి కాపలా కాస్తారు - ఆళ్లే సెరువులకి కాపలా కాస్తారు..." అని మార్గం సెలవిచ్చారు నాయుడుగారు

" లక్షో, రెండులక్షలోగాదూ ?" అని సంశయపడ్డారు లెనిన్‌బాబు.

" ఒ ర్ని ... పోనీరా. ఏవుందాడ, ప్రతి ఆదివారం ముష్టోళ్లకి అన్నాలు పెట్టియ్యండి.. అట్టా రెండు నెల్లు సాలు.. ఆc.. కరెంటోళ్లనిబిల్చి ఆళ్లకిచ్చేది ఇచ్చి కాస్త దీపాలు బాగు చేపిద్దాం, ఆడ శవ సత్రం, ఈడ పెల్లిల్ల హాలు, ఆడ జనాలకి కళ్ల జబ్బులండయ్యో, లేదో వూరక చెప్పేందుకు మన నటాష వుండనే వుంది, మన కంపెనీల్లో కుర్రోళ్లనిదెచ్చి గవర్నెంటు ఆప్పటల్‌కి రక్తం ఇప్పియ్యటం, గవర్నెంటు ఆప్పటల్లో రోగులకి మన తోటల్లోయ్యి బత్తాయి, కమలాపళ్లు, తెచ్చి ఇప్పిచ్చేది, సందుల్లో, బెస్తపిలగాళ్లకి స్కూలు పెట్టిస్తాం.. ఊరక వకరు వచ్చిపోతుంటె పోలా ?, టవున్లో పదిమంది ముసిలోళ్లకి ఫ్రీగా కండ్ల అద్దాలు ఇప్పిచ్చేది. అమ్మాయి నటాషాకాడ యి.సి.జి మిషనుండె, కొంతమందికి వారానికో తడవ పదిమందికి ఊరక చూపెట్టేది. ఆయమ్మాయికి కాలచ్చేపం, పేరొచ్చుదిద్ద, మనకీ పేరొచ్చుద్దీ - అని ప్రజా సేవ పథకం చెప్పారు నాయుడుగారు.


" కరసవృద్ధి బాబాయ్ " కృశ్చేవ్ కెవ్వుమన్నాడు... బాబూరావు పచార్లు చేస్తున్నాడు.

" ఔతే గానీయ్.. కోటి గావాల్నంటే పదేలు కర్చుకావట్లే.. కానీలే - ఇదేందిగనక " అన్నారు నాయుడు మానవత్వంతో తుళ్లుతూ.. " అంతేగాదు, ఎవురాయెనా ? సంగీతం పాడే ఆయన - ఆయనకి సన్మానం చేసిద్దాం - నటాషా మాట్టాడుద్ది, మంత్రిని తెప్పిద్దాం, ఆ సావనీర్లు, సన్మానాలు చేసే వోణ్ణి - ఆళ్లని దెచ్చేది, ప్రెస్సోళ్లని పిలిచి నాలుగు ముక్కలు రాయమంటె ఆళ్లేరాసుకుంటారు..ఆడ కూలోళ్లలకి వందగునపాలు, ఈడ ఆడోళ్లసంగంలో కుట్టు దారపు వుండలు, నాలుగు మిషిన్లూ పడేసేది, ఆడ చెరువుగట్లమీద చెట్లేసేది, ఈడ దుర్గనాగమల్లేస్వరి అమ్మోరికి పూజలు చేపించి, జాతర పెట్టించి, ఆయమ్మకి చీరపెట్టేది, ఈడ వంద కాటన్ చీర్లు - తొంబైరూపాలయ్యి దెచ్చి ఆటవున్లో కంపెనీయాడోళ్లకి ఇచ్చి నమస్కారం పెట్టేది, ఆడ మునిసిపల్ బళ్లో తెలుగు చెప్పే ఆయనకి పంచెలు పెట్టి దండేసి సప్పట్లు గొట్టేది, ఆడ కాలేజిలో కవిత్వం బాగా రాసే కుర్రనాయాళ్లయి కవిత్వం బుక్కులకి నాలుగైదువేలు అట్టిచ్చేది... పప్పు బజార్లో రాత్రి కిరసనాయిలు పొగబండి దిప్పేది, ఓమియో మందులు ఆడ కాలవ కాడ పిల్లలకు ఫ్రీగా ఇప్పిచ్చేది.. సాలు - ఈటన్నిటికి ఎంపీని లాక్కొచ్చేదీ, కాస్త డబ్బులయినా పేరొస్తది. బతికుండంతకాలం మనకిఎర్రిజనం దణ్ణం బెడతారు చెప్పేది సచ్చినట్టు ఇంటారు. కృచ్చెవా - నే జెప్పేదొకటి - ఆడ రూపాయి ఇదు




## ఇంతుల పోరు ఇంతింత కాదయా!

ఢిల్లీ నగరంలో ఓ హిందీ సినిమా షూటింగ్. పేరు 'కృష్ణ'. కధానాయిక కరిష్మా కపూర్. కూతురు హీరోయిన్ అయితే ఆమె అమ్మగారి 'ఫాలో అప్' సాధారణ విషయమేనా? కరిష్మా తల్లి బబితా కపూర్‌కూడా ఆ రోజు షూటింగ్‌కు వెళ్లింది. ఓ వైపు షూటింగ్ జరుగుతుండగా మరోవైపు కధానాయిక తల్లి కబుర్లు చెబుతోందట. ఇంతలో సెట్లో కొచ్చిందట ఆ చిత్ర దర్శకుడి ఫ్రెండ్ 'లక్కీ'. ఆమెను చూడగానే ఎందుకో తెలీని కోపంతో బబిత అనరాని మాటలు అనేసిందట. నాలుగు మాటలనేసి తనూ తక్కువ కాదని చాటిందట లక్కీ. అలా మాటా మాటా పెరిగి ఎవరో ఒకరు సెట్లో వుండాలని



కరిష్మా షరతు విధించేసరికి అటు దర్శకుడి స్నేహితురాలు లక్కీకి, ఇటు కధానాయిక తల్లి బబితకు చెప్పలేక నిర్మాత, మిగతాయూనిట్ సభ్యులు తలలు పట్టుకుని కూర్చుండిపోయారు. హీరోయిన్‌గారు తల్లితో కలసి కస్సు బుస్సు మంటూ కారెక్కేశారు. లక్కీ గారు కదలలేదు లక్కీ గారు మరుసటి రోజు కూడా సెట్లోకొచ్చి తిష్టవేశారు. షరా మామూలే. షూటింగ్ కాన్సిల్. ఆరెండ్రోజుల నష్టం లక్షల్లో నట. వారూ, వీరూ గొడవపడి నడుమ నిర్మాతను 'కృష్ణ కృష్ణా' అనిపించారు.

రొరేయ్ - " అని ' ప్రజాస్పందన, దాని ఆవశ్యకత ' అనే వ్యాసంలాగ చెప్పారు నాయుడు.

జనం మూతపడిన కంపెనీ మాట మెల్లిగా మర్చిపోయారు. లేక వదిలేశారు. ' పాపం ఉద్యోగులు - దేనికైనా రాసి పెట్టుండాల ' ని విజ్ఞులు కూడబలుక్కున్నారు. ' నాయుడుగారి మంచితనం వల్ల ఇన్నాళ్లయినా ఆ కంపెనీ బతికి బట్టకట్టిం 'దని పెద్దలు తమ మంచితనాన్ని వ్యక్తం చేసుకున్నారు. " పైగా దేవుడలా నాయుడుగారిచేత చేయించారు. లేకపోతే ప్రజాసేవకు ప్రజాసేవకు ఖర్చు ఆయనే ఎందుకు పెట్టాలి ? ఏం బిర్లాగారు మన జిల్లా కొచ్చి చెయ్యొచ్చుగా - " అని ధర్మ సూక్ష్మాన్ని , తర్క జ్ఞానాన్ని ' కుర్ర వెధవ ' లకి వివరించారు.

అట్టికాలమున కృశ్చేవ్, బాబూరావు, లెనిన్ బూబూ, ఎంగట్రావూ హఠాత్తుగా తుపాకీ దెబ్బతిన్నట్టయ్యారు !

పాత దొమ్మి కేసుల్లో ఇరుక్కున్నందుకు శ్రమించి కొంత గుంభనంగా ఐదొందల రూపాయల నోట్లను ఇంట్లోనే అచ్చువేసుకుని పంచుతున్నందుకూ బాబూరావుని, పోలీసులు అరెస్టు చేశారు. రియెల్ ఎస్టేట్స్‌లో వెంకటరత్నం హఠాత్తుగా లిటిగేషన్‌లో ఇరుక్కున్నారు. కృశ్చేవ్ ' సినిమా డబ్బాలు (రీళ్లు) లాబ్ లోనే కాలిపోయాయ్ '...

నాయుడుగారు ప్రశాంతంగా పైపు దులుపుకున్నారు.బెంగుళూరులో చెమ్రియా గుర్రం దెబ్బకి కామేశ్వర్రావు నడుం విరిగి విజయవాడలో సొంత ఇంట్లో అర ఇంచి కదల్లేక పడి వున్నాడు - సుబ్బరాయుడు మద్రాసులో నాయుడుగారి ట్రాలర్స్ పనివాళ్లతో, 'వర్క్‌షెడ్యూల్ 'తో గిలగిల్లాడుతున్నారు


నాయుడుగారు నింపాదిగా పొగవదుల్తూ వీళ్లందరూ తనని ఎలా తిట్టుకుంటున్నారో, ఏం చేయగలరో ఊహిస్తూ ముచ్చట పడ్డారు. ఐదారు పేరగ్రాపుల క్రితం నాయుడుగారు ఊహించిన ప్రజాసేవ టోకున, రీటైలుగానూ చకచక జరిగిపోయాయి. చెవులూ, కళ్లూ పూర్తిగా పని చేయని వృద్ధతరం పార్టీ పెద్ద చేత, మంత్రులచేత, స్వచ్ఛంద సంస్థల చేత చిన్న పెద్దా సన్మానాలు తీర్చుకున్నారు నాయుడుగారు. 'పద్మశ్రీ'కోసం ' ప్రాంతీయ యువ సంఘం ' కృషి చేసింది నాయుడిగారి కోసం.

సరికొత్తగా డజను రొయ్యల చెరువులు, ఐదారు డజన్ల భవనాలు ( వివిధ జిల్లా కేంద్రాల్లో ) పచ్చని 'పోరంబోకు ' భూములు ( ఓ యాభై ఎకరాలూ ) పిల్లిలా నడుచుకుంటూ వచ్చి నాయుడిగారి వొడిలో చేరాయి. ఆయన చాలా నిరాడంబరంగా సంతోషించారు. నటాషా కోసం సూపర్ స్పెషల్ హాస్పిటల్ ఫిమానాశ్రయం అంత పెద్దది. గుంటూరు రోడ్లో వెలిసింది. ఎండాకాలం నాయుడిగారి పేర చలివేంద్రాలు పెట్టినట్టే అభిమాన సంఘాలు వెలిశాయి. సినిమా జనాలు నాయుడుగారికి దండలు వేస్తున్న ఫోటోలు కిళ్లీ కొట్లలో, లాండ్రీ షాపుల్లో వెలిశాయి. మినీ డామ్‌లు, బాట్లింగ్ యూనిట్ ప్రాజెక్టులూ నాయుడిగారి చేతి వేళ్లకి ఉంగరాల్లాగ అమిరాయి.

****

విజయవాడలో, విశాఖలో, హైదరాబాద్‌లో వందలాది కవుల కవితాసంకలనాలు అచ్చు వేసిన సంస్థ గనుక ముందుగా మిత్రులయిన కవి మేధావులచేత ' ఖండన ' ఇప్పించి, 'రైతుకూలీ విద్యార్థి మేధావి ' వర్గం ఐక్య ' స్టేట్‌మెంట్ ' రాబట్టాలని రిటైర్ కాతగ్గ ఝాన్సీ ఇండస్ట్రీ ప్రూఫు రీడర్లు, టీనేజి పేపర్ కుర్రాళ్లు తీర్మానించుకున్నారు. ఐతే హైదరాబాద్ వచ్చిన ప్రింటర్స్ మేధావి వర్గానికి సిటీ సెంట్రల్ లైబ్రరీ దగ్గర సమస్యలవంటి తీర్మానాలు ఎదురయ్యాయి.

' రాజ్యాంగేతర, పారిశ్రామిక వ్యతిరేక, రైతు కూలీ అనుకూల, ప్రజాస్వామ్య సానుకూల తాత్విక దృష్టిలో కవి




త్వ విమర్శ జరగాలని, గురజాడ అప్పారావుగారు బస్తర్ స్త్రీ విమోచన విస్మరించి కేవలం పూర్ణమ్మ గురించే రాయడం ఆయన దృష్టిలోపం అని, బ్రాహ్మణ పిడివాదంతో స్త్రీ స్వేచ్ఛ గురించి చెలంగారు రాయడం వర్ణ దురహంకారం అని, నగర దళిత కవులకి పురుష దురహంకారం నశించాలని, దళిత విమర్శకులు అగ్ర వర్ణ స్త్రీల రచనలు విమర్శించరాదని వచ్చిన తీర్మానాలు విని ఝాన్సీ ప్రింటర్స్ తమ సంగతి సన్నగా గొణిగారు.

' దేశంలో నష్టాలొచ్చిన ఎన్నో సంస్థలు మూతపడ్డాయి - దాని కేవంటారు ' అన్న దృష్టి కోణం కూడా వ్యక్తమయిందక్కడ.

' మా కంపెనీలో దళిత, అగ్రవర్ణ స్త్రీ పురుషులున్నారు. పైగా నష్టాలవల్ల కాదు, అన్యాయం వల్ల కంపెనీ దౌర్జన్యంగా మూతపడింది. పడితే పడింది. ఇపుడు తెరిపించాలి , లేదా మాకియ్యాల్సిన డబ్బు ఇప్పించాలి. అందుకే మీరూ మాకు సహకరించి కనీసం సంతకాల ఉద్యమం చేపట్టి మాకు మద్దతు ఇవ్వండి చాలు. ఎంతయినా కవులకి, కళాకారులకి, ప్రింటింగువారికీ సంబంధాలున్నాయిగదా ' అని లెనిన్‌తో సెర్యోష అనే బడి పిల్లలా, నెహ్రూతో జన్నారం విద్యార్థిలాగా విన్నవించారు.

ఆర్తెక్ బాల శిబిరంలో సెర్యోష మొహం చిన్నబుచ్చుకుంది. జన్నారం చిన్న నెహ్రూ వాడికి చెప్పిందేదో బోధపళ్లేదు.

****

అది... కన్నడ సినిమాలకోసం పేర్లు మార్చుకున్న హోసూరు నాగప్ప కార్యాలయం. . ఉడిపి కృష్ణుడి బొమ్మ, 'రాఘవేంద్రస్వామి గళు ' బొమ్మ గోడకి వేలాడుతున్నాయి. డజను అగరవత్తులు ఆయా దేవుళ్లను వా
త
పెట్టిన
చారికలున్నాయి. చందన సుగంధం వాసన.. ఒకనాటి నాగన్న నేడు నాగప్ప .. బిసి హోళి రుచిస్తున్నారు.పక్కనే మైసూరు బృంద, బళ్లారి సుబ్బణ్ణ వున్నారు.

" ఈ పొద్దు కుర్తాలం పోయినా సాపీ[illegible] దినమ్ము పోతామనిపిస్తుంది. ఇద్దే బిసహోళీలో వా[illegible]మిరియాలు దండిగ వేస్తురు " అంటూ చిగుళ్లు కనిపించేలాగ నవ్వుతూ హాస్యం చేసిపెట్టాడు సుబ్బణ్ణ. బృంద విస్కుక్కుంది.

" నాగా నీకు బుద్ది లేదు రా.. ' చిక్క మగళు చిన్నయ్య ' 'కుమార వీర ' ప్లాపయినయ్ ఇది సాల్దా ? బజన పాటలు, బజన రాతలూ ప్రింటు ఏసి, కంపెని సొమ్ము పడవలు కొంటానికి పెట్టి, కెనడాలో ఎన్నారైచేత షేర్లు కొనిపించి గోల్‌మాల్ చేసిన రామానాయుడి దివాలా కంపెనీయా నువ్వు కొనేదీ ?.. డబ్బింగులకే దిక్కులేదు, రీమేకులు దీసి ప్లాపు చేసి మళ్లా పుస్తకాల కంపెనీ కొనేదేంది..నోర్మూస్కోని కూచో - " అని ప్రేమగా బెదిరించింది బృంద.

" పిచ్చిదానా.. కొందాం.. కంపెనీని కొందాం..మనం నడుపుతావా ? నడపం, కొంటాం. అంతే. కొంటాం అంటే ఎంతో కొంతకి బరువ తేలి పోద్ది, లేబరు గొడవ పోద్ది, పరువు దక్కుద్దని చీప్‌గా అమ్ముతారు నాయుడు.. కంపెనీని గవ్వకి ఖరీదుగా కొనేవాడులేడని అన్నా బత్తులోళ్ల కుర్రాడు - అజేయ్‌గాడు లే[illegible].. ఆడి చేత చెప్పిందాం." అని అనునయించారు నా[illegible].

' ఆడెందుకు చెప్పాల ? " అంది బృంద చిరాకు అభినయించి

" ఆడు కుర్రోడుగాదు.. నటాషా ప్రియుడు ఆడు.. నాయుడు అజేయ్‌గాడు చెప్పింది ఇనకపోతే అంతే... నటాషా నెల తప్పుద్ది... సీన్ కట్ చేస్తే - ఆడ బొంబాయిలో అజేయ్‌గాడు నాయుడు షేర్లని పది పైసలకి అమ్మేస్తాడు "

" ఆడు నీమాటే ఎందు వినాల ? "

" నెక్ట్ తెలుగు పిచ్చెర్లో ఆణ్ణి హీరో చేస్తా అన్నా - అదీ ప్రెస్సోళ్ల ముందు "

" ఏం.. చేసిన ప్లాపులు సాలవా ? "

" తీద్దాం.. పిచ్చర్ తీద్దాం... ముహూర్తం షాటేగా ! కట్ చేస్తే అజేగాడు పరువు బొయ్యి మనకాడే వుంటాడు..
జూ ల లో
పెట్టుకోవచ్చు ఆణ్ణి "

" లింకులు బాగానే పెట్టావ్ "

"వొస్తే పాత కంపెనీ కొత్త కంపెనీగా వస్తది మనకి. పాత బాకీలుండవ్ - లేబరుకి పైసా ఇయ్యక్కర్లా..."

" కత అడ్డం గొడితే ? "

" కట్ చేసి ఎడిటింగ్ చేస్తా.. సౌండు మారుస్తా.. నాయుడికి, అజెయ్‌కి - లేదా, నటాషాకి అజెయ్‌కి బొంబాయిలో ఆళ్ల డబ్బుతోనే సన్మానం చేపిస్తా, అమితాబచ్చన్ పక్కన ఫుటోలు వొస్తయి.. ఈళ్లేదో పొడిసేవాళ్లని బచ్చన్‌గారు, ఆయన సెక్రట్రీ పడాల... అటయితే మనకి లాభం, ఇటైతే ఆళ్లకి నష్టం.. మనదేంబోయింది... తీద్దాం. బచ్చన్ వస్తాడు.. అజెయ్ పడతాడు. నాయుడు అమ్ముతాడు.. కంపెనీకి ఎ.బి.సి ఆళ్ల బ్లెసింగ్స్ వుండయ్యి అనిపిద్దాం.."

" ఆ ముక్క ఎబిసి వోళ్లూ అనాలగా ? "

" ఆళ్లు అనరు.. ప్రెస్సోళ్లు రాస్తారు.. దెబ్బకి నాయుడు ఐదుపైసలకి కంపెనీ అమ్ముతాడు - తర్వాత తీరిగ్గా వాళ్ల బ్యాంకులోన్లు తీసి, సిక్కు ఇండస్ట్రీ అని గవర్నమెంటు సాయం చెయ్యాలనేదీ, అడ్వర్టయిమెంట్లు లాగేది.. మ[illegible]సినిమావోళ్లూ డబ్బు ఎగ్గొట్టనోళ్లకాడ యాడ్లు లాగేది.. ఇదేం కాకపోతే ఎవుడో పార్టీవోడు వస్తాడు..కంపెనీకి ముందు ప్రచారం ఇవ్వటం, ఆనక ఆడికి అమ్మటం - కమిషను మిగుల్చుకుని బాకీలు ఆడికి రుద్దేది.. పోయి కాస్త పలకరించవమ్మా అంటే కొత్త నటి - ఆ పిల్లే - ' చిక్లీ ' ఆమెగారు పొయ్యి నాయుడిని, అజేయ్‌కీ పబ్లిగ్గా షేక్‌హాండ్ ఇస్తది.. ఫుటోలు పడతయ్యి. ఆళ్లు సిరాకుపడి ఇదవుతారు, మనకి చిక్కుతారు.." పథకం చిరునవ్వుతో మీసం సరిచేసుకుంటూ చెప్పాడు నాగప్ప.

" ఎదవ సినిమా ఐడియాలు నియ్యి " కులికింది బృంద

"గ్లామరస్‌గావుండే కంపెనీల్ని గ్లామర్‌కోసం పబ్లిసిటీ కోసం కొనాల - అంటే ఎక్కువకి అమ్మటానికి కొనాల.. డబ్బు వుండ యెర్రోళ్లని ముగ్గులోకి లాగాల. బుర్రలో స్క్రీన్‌ప్లే సరిగా పెట్టుకోవాల.. ఎపుడు కట్ చెప్పాలో తెలియాల.. యాపారం... తీదాం..పిచ్చెర్ తీదాం.."అని గ్లాసులో ఐసుముక్కలు వేయించుకున్నాడు నాగప్ప ..

వొళ్లు విరుచుకున్నాడు

" ఉడిపి కృష్ణా "

'[illegible]ష్ణా ' అనే అసిస్టెంట్ కుర్రాడు వచ్చాడు నాగప్ప దగ్గ[illegible].

" నువ్వెందుకొచ్చా ?.. కాస్త పబ్లిసిటీ ఎక్కువైతే ప్రతోడూ దేవుడే.. పో " అని నాయుడుగారి సెక్రటరీకి ఫోను కొట్టాడు నాగప్ప.

*****

నాయుడిగారిల్లు పెళ్లి సీనులాగుంది.. అపుడే కారు దిగివచ్చిన నాయుడుగారి చేతికి ఆరంజి గ్లాసు ఇచ్చారు. తాగుతూ " ఆ ఫ్లాపు ప్రొడ్యుసరుగాడు లేడూ. ఫోజులు గొట్తావుంటాడు.. ఆ ఎర్రి నాయాలకి మన ఫ్లాపు కంపెనీ అమ్మితేబోలా ?" అన్నారు నాయుడుగారు.

" మనం చెప్పే కరీదుకి ఆడు కొనడు - అసలే కన్నడ సినిమా ప్రొడ్డూసరు " అని నసిగాడు రాఘువ అనే కొత్త సెక్రటరీ.

" ఒహ రాయేద్దాం. ఇపుడే అమ్మాలని రూలేంలే. ఆడు మన కరీదుకు ఒప్పుకోవాలంటే ఆ కవిగాడు లేడూ ?.. ఆడు రామాచారి.. ఆడి చేత చెప్పిద్దాం. ఆడు ఆర్థిక మంత్రి ఇంట్లో మనిసి. ఈడ మనం చెప్తే ఢిల్లీ అవార్డు వొచ్చుది. సన్మానం కోసం అమెరికాలో మన కల్చెరు ఆర్గనేజేషనోళ్లు గూడా కార్డు ప్రింటేశారు. ఈడు కాదంటే రెండూ పోతయ్యి. నాగప్పగాడి మీద ఇన్‌కంటాక్సు రెయిడు జేపిస్తా.. దెబ్బతో టయానికి రాజకీయాల పెరెత్తకుండా పడుంటాడు. దమ్ములుంటే మన కంపెనీ కొంటాడు. లేదా, మన కంపెని గురించి పల్లెత్తు వాగకుండాపడుంటాడు - టూ బరడ్స్ ఫాల్డ్ ఎట్ వన్ స్టోన్ .. అద్ది " అని సరికొత్త ప్రణాళి క వివరించి కారిడార్లో డాబర్‌మన్ తల దువ్వారు నాయుడుగారు.

*****

నాయుడు : ఏందయ్యా నీ పిచ్చర్లన్నీ ఫ్లాపేగా ఎందుకంత రేటు ? .. మా కంపెనీ కొను.. నే చెప్పేది ఇను.. మీ సినిమా వోళ్ల పోస్టర్లన్నీ ఈ ణ్ణే ఫ్రింట్ ఏసి సొమ్ము జేస్కో.. చిన్న యూనియన్ బెట్టి మొత్తం పబ్లిసిటీ నీ కాడే అయ్యేట్టు చేస్కో పో.. ఏంది ?

నాగప్ప : " చూదాం.. కొందాం.. మరి అమితాబ్‌తో మాటాడాలి.. అన్నట్టు మీ అజేయ్ బాబు బొంబాయిలో మీ షేర్ల మీద దెబ్బ కొట్టాడంట.

నాయుడు : " ముందు ఫోను పెట్టెయ్యి "



హోసూరు నాగప్ప

*****

రామాచారి : హలో ... నాయుడుగారా.. అవచి తిప్పయ్యగారనుకున్నా.. మీరు చెప్పే ధరకి కొనేంత హృదయం శ్రీ నాగప్పగారి లేదని నా మనసు కనిపిస్తోంది...అన్నట్టు ఢిల్లీ మీరు కల్చెరల్ మినిస్టర్‌గారితో.... "

ల్బు, ఈడ లక్ష దీసుకో మన చేతికి ఐదు ప్రైవేటు డాము లు రాలే ! అదీ ! జనం ఎర్రి వెదవలు - అట్టంటే గలగ లానవ్వుతారు - ఇట్టంటే కోప్మొచ్చి ఎగిరిపడతారు. జనం కోపం, జనం ఆనందం, మంచితనంతో లాగటం ఈజీ కాని బుర్రుండాల.. బిస్కెట్లెయ్యకుంటె కుక్కగూడ రాదు నా మీరే బాగా రాస్తారంటగా. అందుకే మీకే వొచ్చుద్ది. సరెగాని మనకవులంతా యూనియన్ బెట్టి సినిమా ప్రొడ్డుసర్లు, ఫైనాన్సర్లు పాటలు రాయకుంటా ఏదేనా గొడవ చెయ్యలేరంటండీ ?!. మంచిది. వుంటా..మ లేసియా బోతున్నా మద్యన్నం ఫ్లెయిటుకి. నమస్తే .."

*****

సి.డి.లో డోలీసజాకె రఖనా పాటలు చెవుల తాట తీస్తున్నాయి.

"అమ్మ నటాషా .. ఏందది ? సౌండు తగ్గిచ్చమ్మ.. మన అజేయ్‌గాడికి బుద్ది లేదమ్మా.. నాకు చెప్పకండా నాకు సన్మానం కార్డు ప్రింట్ ఏసేడు. ఆడు రామాచా రి, నాగప్ప, ఇండస్ట్రీ మంత్రి, ఎవురో ' చిప్లీ ' అంట సి నిమా ఆడ మనిసి పేర్లుండాయి నా పేరు పక్కమ్మొం ట సన్మానాలు జరిపించేవోడు రెడీగా సావనీరు డబ్బు కోసం వచ్చె. ఆడెవడో కుర్ర నాయాలు ఆడి పేర్న స్పెష ల్ అవార్డులంట. నాకిస్తాడంట... ఏందిది అన వసరంగా.. టయం వేస్టు " అని సిగ్గు పడుతూ నల్లగా మురిసిపోయారు నాయుడుగారు "

*****

జాగర్తమ్మా.. నువ్వు సాయంత్రం ఫ్లైయిట్‌కి బయల్దేరా ల.ఎక్కణ్ణో మన యవ్వారం లీకయింది. ' అవాలా ' లిస్టులో పడేట్టున్నాం తల్లీ...ఈడంతా ఎవురో ఏందో చేస్తన్నారు.. ఈడ చెయ్యాల్సినయ్యన్నీ చేసి మనం ఢి ల్లీ బోదాం." అంటూ అత్యవసర జాగ్రత్తలు చె ప్పారు...

నంబరు నొక్కి డిఐజితో మాట్లాడారు..

"గారెంటీ అనిగాదుగానీ, మనాళ్ల పనే ఇది.. మీకు తెలవదా మియ్యి అరవైకోట్లు గల్లంతయినయ్ .. ఎ లర్టు జేపించా.. వర్రీగావాకండి. నేవుండాగా.. " అని డిఐజి ధైర్యం పలికి సిఐడి బ్రాంచికి ఫోన్ చేశారు.

ఆడు మన కరీదుకు ఒప్పుకోవా లంటే ఆ కవిగాడూ లేడూ ?.. ఆడు రామాచారి . . ఆడి చేత చెప్పిద్దాం. ఆడు ఆర్థిక మంత్రి ఇంట్లో మనిసి. ఈడ మనం చెప్తే ఢిల్లీ అవార్డు వొచ్చుద్ది.



నగరంలో సాయంత్రం సన్మాన సభ రేగిపోతోంది. అదే సమయానికి..

నాయడిగారి మాజీ సన్నిహిత బృందం హఠాత్తుగా విడుదలయ్యారు..

ఆ రాత్రి ఎవరో మూడువందల అరవై డిగ్రీల్లో మె డని తిప్పిన కారణంగా పెదబాబు వంకర తిరిగి బం దరు కాలవలో తేలాడు. గవర్నరు పేట చెట్ల బజారు మలుపు దగ్గర నాయుడిగారి డాబర్‌మాన్ పడివుంది శ వంగా. పక్కనే వేలాది షేరు కాయితాలు మండుతు న్నాయి. నటాషా ముచ్చట పడే డాలరు చైను, దాని వ జ్రపు ముక్క ఏలూర్ రోడ్డు పక్కన ' లభించాయి ' పోలీసులకు..

నాయుడిగారి గుండెల్లో సైరన్ మోగింది.

"దీని .. ఏందిదంతా ? .. ఎవుర్దీ పని ?.. అమ్మా నటాషా నువ్వు పర్సనల్‌గా మన కంపెనీలన్నిటికీ పేరు పేరున ఫోన్ చేసి అందర్ని జాగర్తగా వుండమ ను. డైరీలు, ఎంఓయులు, లాగ్‌బుక్‌లు, డాక్కుమెం ట్లు, షిప్‌మెంట్ ఓచర్లు, ఎక్స్‌పోర్టు బిల్లులు, బ్యాంకు 'బియార్ ' కాయితాలు మట్టి మశానం .. అన్నీ కేర్‌పు ల్లీగా వుండాలని చెప్పు, ఏడయ్యక్కడ పొక్కనియ్యద్దు..

సకాలంలో ట్రేడ్ యూనియన్ పెద్దలు, ఇరువైపుల లాయర్లు యూనియన్ కేసుని కృష్ణలో కలిపిన సంగతి బయటపడింది. నాయుడు ఎంత ఇస్తే అంతే పుచ్చుకు ని ఎవరి దార్లో వారు పోవాలని ఝూన్సీ సిబ్బందిలో ఎక్కువమంది ఒక తీర్మానానికి వచ్చారు. కంపెనీ అ మ్ముడు పోయినా, ఇక తెరవకపోయినా ఒరిగేదేం లేద ని కింది స్థాయి సిబ్బందికి అర్థమై పోయింది. ఈలోగా ఈ కంపెనీ ఉద్యోగులకి పనిరాదని, వాళ్ల వల్లే కంపెనీ మూసివేయవలసి వచ్చిందని నాయుడిగా [illegible]న్నిహిత స్నేహితులు ప్రచారంలో నిర్విరామంగా శ్ర[illegible]ంచారు.

కంపెనీ విషయంలో ఉద్యోగులకు దానం పుచ్చుకు నే సంస్కారం లేకపోయినందువల్లే దాత కృషి వట్టి పోయిందని, ఎవరేనా ఎంతని దానం చేయగలరనీ అ ధికార , అనధికార, స్వాధికార సమున్నత వర్గాలు-ప్ర వచించాయి.

*****

## నిష్క్రమణ


కృష్ణాబ్యారేజీమీద తొలి వెలుగు మెరిసింది. కృష్ణ నీ ళ్ల మీద వెలుగు పువ్వులా విచ్చుకుంది. పట్టణ వీధులు చిమ్ముతున్నారు. హైదరాబాదు నుంచీ గాలిలో తేలి వ చ్చే లగ్జరీ వీసిఆర్ బస్సులు వాల్తున్నాయి...

అప్పుడు తెలిసింది ప్రజలకు..

రామానాయుడుగారు సకుటుంబ సమేతంగా హొన

# బచ్చన్ 'రిష్తా'

అమితాబ్ బచ్చన్ ఎంత పొడుపో, అతని పేరు ప్ర ఖ్యాతులు అంతకన్నా పొడవైనవి. ఆయన మాట్లాడితే వార్త. సినిమా స్క్రీన్ మీద నుంచి దేశ రాజకీయాలవరకు పాకిన బచ్చన్ ఇమేజ్ నీడ ఇప్పుడు కార్పొరేట్ రంగంపైకూడా ఎబిసిఎల్ పేరిట విశాలంగా పరుచుకుం ది. అందుకే అందరూ 'బిగ్‌బి' అని పిలుచుకునే అమితా బ్ మళ్లీ నాలుగేళ్ల తర్వాత నటిస్తున్నాడన్న వార్త విశేష ప్రాచుర్యాన్ని సంపాదించుకుంది. స్క్రిప్టుతో సహా అన్నీ రె



డీ అయ్యాయని,మాధురీ దీక్షిత్, జూహీచావ్లాలు కథా నాయికలుగా ఎంపికైనారన్నది ఆ వార్త. ముహుర్తపు షా ట్ దగ్గరకు వచ్చిన ఈ కొత్త సినిమా పేరే 'రిష్తా'.అయితే ఈ చిత్రం ఇప్పుడు మార్పులు, చేర్పులకు గురవుతోంద ట.' అమితాబ్ ఆనాటి మీ ఇమేజ్ వేరు. ఇప్పుడేంటో తె లీదుగదా! మరో హీరోకూడా చిత్రంలో వుంటే బావుంటుం దేమోనని' హితులు, సన్నిహితులు గుసగుసలాడారుట. అందుకే చిత్రంలో మరో హీరోగా షారుఖ్‌ఖాన్ వుండబో తున్నాడట. కథలోనూ స్క్రిప్టులోనూ చాలా మార్పులు చేస్తున్నారటకూడా. కథాబలానికి పెద్దపీట దొరికిన రోజు లు కదామరి!

లులూ వెళ్లిపోయారు... శాశ్వతంగా అక్కడే వుంటామని, అదే తమ ఆఖరి ప్రకటన అనీ, భారత దేశంతో రుణం తీరిపోయిందనీ చివరి ప్రకటనగా రామానాయుడు సంతకంతో సహా పత్రికలు అచ్చువేశాయి.

తెల్లవారుఝామున నాలుగింటికి నాయుడిగారి భవంతిపై

పని చేయమంటే డబ్బు అడిగే కుతర్కం, కుత్రిమ విలువ మధ్యతరగతి, పేద వర్గాల్లో నశించాలి. డబ్బుకోరి చెట్లన్నీ పళ్లిస్తున్నాయా ? ఆలోచించండి.. డబ్బు తీసుకుని ఆవులు పాలిస్తున్నాయా ?



వా రా

త్తుగా 'రెయిడ్లు' జరిగాయి.. ఆయన హోటళ్లు,ట్రాలర్లు, ఫ్యాక్టరీలు ' సీజ్ ' చేశారు.బ్యాంకు ఎకౌంట్లు 'ఫ్రీజ్' అయ్యాయి. ఆయన సన్నిహిత మిత్రులు అరెస్టయ్యారు.. రిజర్వుబ్యాంకు అధికార బృందాలు, రాజకీయ పరిశీలక బృందాలు, సిబిసిఐడి అధికార బృందాలు తనిఖీలు చేశాయి.. ఈ విషయంలో స్థానిక పోలీసు అధికారులకీ, సిఆర్‌పి అధికారులకీ, సిఐడి వర్గాలకీ గొడవ జరిగింది.

ఆయన పారిపోయి ఆర్థిక నేరాలనుంచీ తప్పించుకున్నాడని హిందీ పత్రికలు రాశాయి. ఆయన తన సరికొత్త వాణిజ్య పథకాలను విస్తరించి అక్కడే ప్రశాంత జీవనం సాగించడానికి హోనలులూ వెళ్లారని ఇంగ్లీషు పత్రికలు రాశాయి. తెలుగు ప[illegible]లు మాత్రంఆయన ఆంధ్రదేశం మీద అలిగి తమ [illegible]వను, దాన ధర్మాలనూ సరిగా వినియోగించనందున ప్రజలపై కలిగిన వైరాగ్యంతో వెళ్లి పోయారని రాశాయి. పదిపదిహేనేళ్లలో పాతికవేల కోట్ల రూపాయలు ఆయన ఆర్జించగల స్వశక్తి, సామర్థ్యం, ఉన్నత కృషిని, ఆస్తుల వివరాలనూ డబ్బాలు కట్టి రాశాయి. ఐతే ఆ మర్నాడు పత్రికలన్నీ రూన్నీప్రింటింగ్ కంపెనీలో ఉద్యోగులు నాయుడుగారికి విరక్తి కలిగించినందున, స్వతహా ఉద్యోగులు దోపిడీ చేసే ప్రవృత్తి కలవారు కావడం చేత ఆయన ముద్దుగా పెంచుకున్న కుక్కను, కంపెనీనీ నలిపి వేయడం వల్ల ఆయన సుకుమార హృదయం దెబ్బతిన్నదని , ఆయన హోనలులూలో సన్యసించి జెన్ బౌద్ధం స్వీకరించారని రాశాయి.

*****

## విచార కుసుమాలు

విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో ఆనంద తీర్థం పీఠాధిపతి స్వామి ప్రజానంద పత్రికల వారిని ఉద్దేశించి ఆ రోజు ప్రసంగించారు. " భారత దేశం శాంతి సౌభాగ్యాలకు నిలయం. జ్ఞాన, విజ్ఞాన , యోగ, ధార్మిక సంపదగల ఈ దేశంలో శ్రీ నాయుడు ఒక వజ్ర సంకల్పంతో తమ యవ్వనాన్ని ధారపోసి రాష్ట్ర ఆర్థిక ప్రగతి కోసంధర్మదీక్షతో పరిశ్రమలు స్థాపించారు. ఆయన హృదయాంతర రంగంలో దేవుని రూపం. పైకి సాధారణ మానవుడు. అందుకే తాము స్థాపించిన అన్ని పరిశ్రమలూ ప్రజా సేవ చేస్తూ కోటానుకోట్లు ఆర్జించగా ఒక్క పరిశ్రమ మాత్రమే దెబ్బతినడంతో, అక్కడి ఉద్యోగులు తమకి ఏవో రావలసినవి చిన్న మొత్తాలున్నాయిని అడగడంతో ఆయన మనసు గాయపడి .. ఎంత చేసినా ఈ దేశానికి చాలదని వాపోయి విదేశాలు వెళ్లి పోయారు.. అక్కడే ఆయన మానవుడిలా ప్రవర్తించారు. తనలోనున్న దైవాన్ని ప్రకటించలేక పోయరు.. ఆయనకి నా ఆశీర్వచనాలు. కోటానుకోట్ల ఆర్థిక ప్రగతి ఓ పక్కన సాగుతుంటే కేవలం హీనమైన కొన్ని వందల రూపాయల కోసం ఉద్యోగులు నోరు తెరిచి అడగటం ఒక వెన్నుపోటువంటిది. ఒక్కవంద రూపాయలు త్యాగం చేయలేని ప్రజలకు ఎవరు మాత్రం ఏంచేయగలరు ? ఈశ్వరుడే వారికి రక్ష " అని ముగించారు.

మరునాడు విశాఖపట్నం ప్రెస్‌క్లబ్‌లో హోసూరు నాగప్ప ప్రసంగించారు.

" ఆయన అజాత శత్రువు. మెత్తని వాళ్లని మట్టుపెట్టాలని యత్నించడం తప్పు. అందుకే తాను పట్టెడన్నం పెట్టిన ఉద్యోగుల ప్రవర్తన తట్టుకోలేక సన్యసించి వెళ్లిపోయారు - హోనలులూకు. ఆధ్యాత్మిక శక్తి సాధించగలమేమోగాని, ఆర్థిక సత్తా సాధించలేం.. అందుకు నిర్విరామంగా కృషి చేసి కోటానుకోట్లు సాధించి - అదీ రాష్ట్ర సర్వతోముఖ ప్రగతి కోసం . జీవితంలో చివరి దశలో ఒక మహోన్నతుడు విరక్తి చెంది వెళ్లారంటే అది ఆర్థికశిఖరం చేరే ప్రతి సాహసికీ ఒక దెబ్బ.. అందుకే మధ్యతరగతి, క్రింది తరగతి ఉద్యోగులు, నిరుద్యోగులూ డబ్బు వ్యామోహం వదలుకుని నాయుడిగారి వంటి సాహసుల చేతికి మరింత బలాన్ని ఇవ్వాలి. అప్పుడే దేశప్రగతి సాధ్యం. పని చేయమంటే డబ్బు అడిగే కుతర్కం, కుత్రిమ విలువ మధ్యతరగతి, పేద వర్గాల్లో నశించాలి. డబ్బుకోరి చెట్లన్నీ పళ్లిస్తున్నాయా ? ఆలోచించండి.. డబ్బు తీసుకుని ఆవులు పాలిస్తున్నాయా ?తప్పు .ఒక మహనీయ ఆదర్శవంతుడిని క్షోభ పెడితే మిగత మహనీయుల స్ఫూర్తి ఏం కావాలి ? "జనం చప్పట్లు చరిచారు.. టి.వి, రేడియో, పత్రికలు విశదీకరించాయి.

' ప్రముఖ కవి, వేదాంతి రామాచారి హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో నివాళి కార్యక్రమంలో పాల్గొన్నారు.'

" నేడు దుర్దినం!... ఆర్థిక ఆకసం వైరాగ్యపు మబ్బులతో ముసురుగప్పివుంది. దుర్దినం - అంటే సంస్కృ

## విశ్వసుందరి వివేచన



"సం తోషాన్ని ఎవర్నుంచి అరువు తెచ్చుకోనూ?అలా అడిగితెచ్చుకోవడం నాకిష్టంలేదు. అడిగి తెచ్చుకునే ఆనందాలలో ఫలమేమిటి? విధిరాతలో ఎలా రాసిపెట్టి వుంటుందో అలానే జరుగుతుంది".విధితో పోరాడి విసిగిన వయసు ముదిరినవ్యక్తి మాటలు కావవి. నవనవోన్మేషాల విశ్వసుందరి కవితా పంక్తులివి. ఇటీవల దక్షిణాది నిర్మాత కుంజుమోహన్ చిత్రంలో నటించడానికి సుస్మితాసేన్ అంగీకరించింది. సుస్మిత సహచరి, ప్రపంచ సుందరిఅయిన ఐశ్వర్యారాయ్ అంతకుముందే మణిరత్నం చిత్రాన్నిఒకె చేసింది. ఈ నేపథ్యంలో సుస్మిత నెవరో 'నువ్వు ఐశ్వర్యను చూసి నటించాలనుకుంటున్నావా?" అని అడిగారట. అంతే. విశ్వసుందరి నోట ఈ మాటలు వెలువడ్డాయి. "నేనెవరినీ అనుకరించను. చూసి నేర్చుకోవాలనుకోను. ఐశ్వర్యను అనుసరించే నేను 'మిస్ ఇండియా'ను కాలేదుకదా! " అని అభిప్రాయపడింది. ఎంతయినా అందాలపోటీలో విశ్వమోహనంగా జవాబిచ్చిన అమ్మాయికదా!

తంలో మేఘావృతమైనరోజు అని అర్థం.. నిజం.. నా మానసాకాశంలో మేఘాలు కమ్ముకున్నాయి. .. ఆ చిత్రాన్ని తొలగించలేను.. భౌతికంగా నాయుడు హానలులూలో వున్నా - మనకి లేనట్టే.. మన రాష్ట్ర ఆర్థిక పారిశ్రామిక సాంస్కృతిక ప్రగతికి నేనున్నానని చెప్పే తేజస్సు ఏదీ ఇక ?!.... అందుకే నేనంటానూ... ప్రగతీ ఒక ప్రశ్నార్థకమైతే.. అంటే ప్రగతి... లో " గతి " ఆగతి వంగిపోయింది.. ప్రశ్నార్థకంగా ( బోలెడు చప్పట్లు ) .. అందుకని .. నేనంటా...

ప్రగతి ఒక ప్రశ్నార్థకమైతే
గతిలేని ప్రజకు నీవొక ప్రార్థన వౌతావు...
నీప్రార్థన ఒక ప్రశ్నార్థకమైతే ..
ఆకాశమే ఆశ్చర్యార్థకమౌతుంది...
ఆశ్చర్యార్థకంలో ఆశ్చర్యము, అర్థమూ నీవే

నిజానికి ప్రశ్నార్థకంలో సగం ఆశ్చర్యార్థకమే !..
( విపరీతంగా చప్పట్లు )

అందుచేత.. ఫలానావారు కోట్లు సంపాదించాడంటారు. మరి ప్రజలు ఇవ్వని కోట్లు ఆయనకెలా వస్తాయి ?.. అంటే ఒట్లవంటి కోట్లిచ్చే కోటానుకోట్ల ప్రజల ప్రగతి గతి కోసం ఆయన వద్దకు కోట్లు చేరాయి. మరి నా వద్దకు ,నీవద్దకూ ఎందుకు చేరలేదూ ? .. కనుక గతితర్కం, ఆ చంద్రతారార్కం నాయుడుగారు.. అని నేనంటా...అందుకే ఉచ్చనీచాల్లేకుండా తుచ్ఛమైన డిఏలు కావాలనో పదిరూపాయలు పెంచమనో పేద, మధ్యతరగతి ప్రజలు నాయుడుగారవంటి ప్రగతి ప్రవక్తలను నొప్పిస్తే ఏమౌతుంది...కోట్లు కనక వర్షం కురిపించే మబ్బును వుండనివ్వాలి... దాన్ని పాపం తరిమేసే .. ఏదీ రాలదే ! ?.. చూడండి.. ఆ మేఘం ఇక కనకం వర్షించదు.. ఈ ప్రజకు దాహం తీరదు.. ఈ గడ్డకట్టిన హృదయం కరుగదు " - అని ముగించారు..

*****

ఝూన్సీ ప్రింటర్స్‌లో నిరుదోయగులుగా మిగిలిన వాళ్లు చెల్లా చెదురై పోయారు. వెయ్యిరూపాయల ఉద్యోగులు ఐదొందలకి, ఐదొందులు తెచ్చుకునేవాళ్లు నూటయాభైకి వివిధ ఇతర ఫ్యాక్టరీలకు పోయారు. ఉద్యోగులవల్లనే నాయుడుగారు సన్యసించి వెళ్లిపోయారని గుండె నిబ్బరం చేసుకున్న అనేక ఫ్యాక్టరీలు, ప్రజలూ ఝూన్సీ కంపెనీ మనుషులు కనిపిస్తే ప్రమాదమని గుర్తించారు. నాగప్ప తీసిన ' నాన్నకు నలుగురు ' అనే చిత్రం విడుదలయి ఆంధ్రదేశంలో శత దినోత్సవం జరుపుకుంది. తెలుగువారి చక్కని సంస్కృతి ఈ చిత్రం ద్వారా ప్రచారం చేసినందుకు వివిధ సాంస్కృతిక సంస్థలు సన్మానాలు జరిపాయి. ఇటువంటి కుటుంబగాథా చిత్రాలు నిర్మించినందుకు 'నాయుడు రిఫైనరీస్ 'సంస్థ తరుపున నామేశ్వర్రావు నాగప్పని సత్కరించి నాగప్పచే ' ఇద్దరు, లేక,ముగ్గురు చాలు ' ( సంతానం విషయంలోకాదు ) అని - స్త్రీ పురుష సంబంధాలకు వర్తించే చక్కని మరొక 'కుటుంబగాథా చిత్రం' తీయమని 'ఫైనాన్స్' అందజేశారు. అకౌంట్లు ' పరిశుభ్రపడి ', కొత్త రిజిస్ట్రేషన్‌లతో ' నాయుడూ అసోసియేట్స్ ' సంస్థ వంద ఫ్యాక్టరీలకు లైసెన్స్ సాధించి ఆంధ్రదేశ ఆర్థిక ప్రగతికి కృషి చేస్తోంది. వాటి ప్రారంభోత్సవ సభలో ఐదురాష్ట్రాల ముఖ్యమంత్రులు వచ్చి ప్రసంగించారు. సన్యసించి వెళ్లిన నాయుడుగారి గురించి రామాయణం రామ్మూర్తి గుర్తు చేసుకొని మరీ ప్రసంగించారు...

" నాయుడు గారు ఒక చైతన్యం. ఆ చైతన్యాన్ని స్మరిస్తూ నేటి కొత్త సంస్థలు అదేవిధంగా కృషి చేయాలి. నాయుడగారు నిమ్మలూరులో ఒక వృద్ధుడికి కళ్లద్దాలు, గుడ్లవల్లేరులో ఒక టాయిలెట్ గది కట్టించారు. గుమ్మలూరులో కిరోసిన్ ఇప్పించారు . ఒకసారి, బుర్రిపాలెం వద్ద రైతులకోసం గుడిసెలు వేయించారు.. ఏలూరులో రిక్షాలు - పదేకావచ్చు ఇప్పించారు. పేదలకు ఆదివారం అన్నదానం చేయించారు. నటాషాగారిచేత కంటివైద్యం, ఎముకలకు చికిత్స చేయించారు. షెదరా వూరులో కరెంటు దీపం వేయించారు. రెండు [illegible]. ఇదీ ఇలా అని ఎన్నో చేశారు. ' అంతేకాదు స[illegible]త సాహిత్యాలంటే ఆయనకు ఎనలేని ప్రేమ. 'రామ్మూర్తి పంతులుగారూ డబ్బుదేవుందండీ,నేడు వస్తుంది, రేపు పోతుంది.. మనుషులమీద ప్రేమ, జంతువులమీద సానుభూతి ముఖ్యం ' అని నాతో అనేక సార్లు అనేవారు.. తాను తింటూ ఇతరులను తినమనేవారు. అలాటి మెత్తని హృదయాన్ని గాయపరచిన ఉద్యోగులు.. తుచ్ఛమైన డబ్బు - తమకి రావలసినదే కావచ్చు - అడిగి నేడు ఏమయ్యారు ?.... అదీ ఫలితం ! ఇచ్చినది పుచ్చుకోవడం ధర్మం, న్యాయం, అడగడం , ప్రశ్నించి మాట్లాడటం అనేది ధర్మ విరుద్ధం.. అందుకే అడిగించుకున్నామే అన్న నైరాశ్యంతో వెళ్లి పోయారు.. హు... ఐతేనేం.- నేడు ఆయన చైతన్య స్ఫూర్తి చిగురించింది.. మహాసంస్థలయి విస్తరిస్తున్నది. అదీ దైవాజ్ఞ..

నాయుడుగారు గొప్పవారు. ఒక వృద్ధుడికి కళ్లద్దాలు, గుడ్లవల్లేరులో ఒక టాయిలెట్ గది కట్టించారు. ఏలూరులో రిక్షాలు - పదే కావచ్చు ఇప్పించారు. తాను తింటూ ఇతరులను తినమనేవారు.



# మాధురీ-హుసేన్ 'కుంచె'రాగం



కుంచెతో ఎన్ని బొమ్మలు గీసినా, ఎన్ని రంగులు అద్దినా మాధురీ చిరునవ్వులతో సరి అవునా! అవుననే అనుకున్నట్టున్నాడు చిత్రకళారంగంలో సుప్రసిద్ధుడైన ఎం.ఎఫ్.హుసేన్. మాధురీనే చిత్రం నిండా నింపుకుని ఎన్నెన్ని చిత్తరువులు గీస్తున్నాడు! 'అచ్చమైన భారతీయ మహిళకు ఆదర్శవంతమైన రూపు మాధురీది' అని ఆయన తెగ పొగిడేస్తున్నాడుకూడా. ఈ మధ్యనే మాధురీ దీక్షిత్‌కు కాస్త జబ్బు చేసినట్టు తెలిసిన ఈ 'లేటు వయసు ప్రేమికుడు' తెగ తల్లడిల్లిపోయాడట. ఇప్పుడు మాధురీ ఓ.కె. కానీ, ఎం.ఎఫ్.హుసేన్ గారే కాస్త నలతగా వున్నారట.అభినవ ఫ్లారెన్స్ నైటింగేల్ రూపెత్తి తన వీరాభిమాని హుసేన్ సాబ్‌కు శుశ్రూష చేస్తుందేమో చూడాలని కొందరి కుతూహలం. హుస్సేన్ సాబ్‌కు ప్రత్యేక శుశ్రూష అవసరమా? మాధురీ ఒక్కసారి నవ్వితే చాలదూ!

సరే... నాయుడువంటి మహోన్నతులు రాష్ట్ర, దేశ ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తుంటే గిట్టనివాళ్లు దీన్ని నల్లడబ్బు అనవచ్చు, లంచాలిచ్చి అధికారులని కొన్నారని అనవచ్చు. విదేశీమారకం వ్యవహారంలో ప్రభుత్వాన్ని మోసం చేశారనవచ్చు. ఇలా ఎన్నేనా అనవచ్చు..కానీ సత్యం ఏకం - అదే ప్రగతి . గిట్టని వాళ్లది ప్రచారం - అసత్యం.. చూశారా.. అజాతశత్రువే అలిగిననాడు..... అలిగారు... వెళ్లిపోయారు... నాయుడుగారు లేని లోటులోటే.. ఇప్పుడు దశదిశలా విస్తరించాల్సి వుంది ఆయన వెలుగు. తనతోబాటు కలిసి తిరిగే వ్యక్తులపై ఆయనకు ప్రేమతో కూడిన వాత్సల్యం వుండేది.. 'నాకిక భోజనం అక్కరలేదయ్యా, మీ హాస్యోక్తులు చాలు. పేదల చిరునవ్వు చాలు.మిత్రులు భోంచేస్తే చాలు. ' అని



కృచ్చేవా - నే జెప్పేదొకటి -ఆడ రూపాయి ఇదుల్చు. ఈడ లక్ష దీసుకో మన చేతికి ఐదు ప్రైవేటు డాములు రాలే ! అదీ ! జనం ఎర్రి వెదవలు



తరుచు అనేవారు...

అని కన్నీరు తుడుచుకున్నారు..

సభనుండీ బయటకి వచ్చిన ఝూన్సీ సంస్థల చిరద్యోగి రాఘవరావు బీడీ వెలిగించి అడుగు ముందుకి వేశాడు. ఇపుడు అతని భుజం ఎవరో తట్టారు.... బెంజిసర్కి[illegible] కిళ్లీకొట్టు నరసయ్య.

" బా[illegible]ండారా సార్ ? మీ కంపెనీ మూత ఏపిస్తిరే...ఇపుడు యాడ వుండారూ ? " అని నరసయ్య ప్రశ్నించారు.

" ఏడా లేదండి.. సొంతంగ స్క్రీన్‌ప్రింటింగ్ చేద్దామనుకుంటున్నా .. సైన్‌బోర్డు రాసే పనిగూడ తగిలింది " అన్నాడు రాఘవరావు.

" మీకు రావాల్సిన డబ్బులు రాలేదని బాధపడవాకండి రాగవరావుగారూ.. దేశంలో పూటకూల్లే నోళ్లు చానా మందివుండారు.. ఆళ్ల మొకాలు చూసి ధైర్యం తెచ్చుకోవాల.. నిజానికి నాయుడుగారు మంచోడండి.. ఎదవది కారు తోలేవాడు ఎదురయినా సరే, ' ఏరా బాగుండావా ' అనేవాడు. రోడ్డేపిచ్చా, ఎండకాలంలో రోడ్లమీద పొయ్యేవాళ్లకి నీళ్లు తాపిచ్చే కుండలు పెట్టిచ్చే.. మంచోడు.. ఆ మాత్రం ఎవురు చేస్తారు చెప్పరాగవా ? టాటావోళ్లు వొచ్చి మనూర్లో పేదోళ్లకి అన్నం బెట్టమనుసూద్దాం ! ఒకటిగాని, ఐదుగాని రుచ్చాలు ఇమ్మను ?!.. ఇంతమంది ఈ దేశాన్నేలేరు.. ఎవురైనా ఒక్కడు - ఒక్కడు - చీమకుర్తి రోడ్డు ఊడిపించాడంటయ్యా ... మంచోడయ్యా.. ఆయన ఎందుకు చెయ్యాల ? మంచేచేసి ఎల్లిపాయె.. మనం చెయ్యగల్దువా ఆ పని ? .. అది .. వస్త రాగవా .. మొన్న బీడీలయి పదేను రూపాయలివ్వాల నువ్.. తరవాతియ్యిలే నీడబ్బు ఏడకి పోద్ది " అని సమాధానం అవసరం లేదన్నట్టు వెళ్లిపోయాడు నరసయ్య.

ఆరిపోయిన బీడిని మళ్లీ వెలిగించాడు రాఘవ. అగ్గిపుల్లను ఆర్పకుండా విసిరేశాడు.. అది చిత్తు కాయితాలమీద పడి మంటల్లేచాయి:. అది నగరాన్ని మంటల్లో మసి చేసింది.. మంటలో సర్వం ధ్వంసమైంది.. అని తాను ఊహించిన దృశ్యమంతా రాఘవ గుండెల్లో పొగ చూరింది.. రాజుకుని మంటెక్కించింది. లోలోపల మంట మండుతోంది.. అలాగే నడుస్తూ తన గదికి చేరాడు. చీకట్లో తాళం తీస్తున్నాడు.. .

క్రమంగా క్రమంగా సనసన్నగా, కుప్పగా..

బూడిదలాగా రాలిపోయాడు...

తెల్లారింది

పట్టణాలు, నగరాలూ గలగలలాడుతున్నాయి. ఎన్నెన్నో రంగుల గొంగళీలు పచ్చదనం మీద పాకుతున్నాయి.

*

**ఈ కాస్తా - తల్లావఝ్ఝల విద్యాపతికి, మరి ఇద్దరు పతంజలులకీ ....... - శివాజీ**

# కొండంత ప్రచారం

విదేశీ ప్రశంసలను విశేషంగా పొందిన శేఖర్‌కపూర్ 'బందిట్ క్వీన్' చిత్రం స్వదేశీ విమర్శలను తీవ్రంగా ఎదుర్కొంది. మొదట్లో ఫూలన్‌దేవి అడ్డంకులు, తర్వాత సెన్సార్ అభ్యంతరాలు ఇప్పుడు విడుదలైన తర్వాత 'శివసేన' నుంచి ఆటంకాలు పరోక్షంగా ఈ చిత్రానికి కొండంత ప్రచారాన్ని సంపాయించి పెట్టాయి. ఈ చిత్రం ప్రాజెక్ట్ విలువ 7 మిలియన్ పౌండ్లు. బ్రిటన్‌కు చెందిన ఛానల్ ఫోర్ ఈ మొత్తం ఖర్చును భరించి విదేశీ హక్కుల్ని పొందింది. మన దేశంలో ఎబిసిఎల్ నిర్మాత బాబి బేడీకి రూ.1.5 కోట్లు చెల్లించి ఈ చిత్రం హక్కుల్ని సంపాయించుకుంది. మనదేశంలో ఈ చిత్రం తక్కువ కట్స్‌తో రిలీజ్ అవడానికి ఎబిసిఎల్ బిగ్‌బాస్ అమితాబ్ చలవేననివార్తలు వస్తున్నాయి.మాసూమ్, మిస్టర్ ఇండియా సినిమాలను తీసిన శేఖర్ కపూర్‌కు ఆలస్యంగా సినిమాను పూర్తి చేసే దర్శకుడిగా పేరుంది. అయితే, సీమా బిశ్వాస్ ప్రధానపాత్రధారిగా 'బండిట్‌క్వీన్'ను మట్టుకు 70 రోజు



ల్లోనే పూర్తి చేశారు. కానీ, చిత్రం రిలీజ్ మట్టుకు రెండేళ్ల తర్వాతే అయింది. అనుకున్న స్క్రిప్ట్‌లో ఎలాంటి మార్పులు లేకుండా తెరకు అనువదించిన 'బండిట్‌క్వీన్' వాస్తవిక జీవితానికి దృశ్య రూపమని శేఖర్‌కపూర్ అంటే, సెన్సార్‌మరో రకంగా తలంచి ఇబ్బందులకు గురిచేసిందట. నిర్మాత బాబి బేడి కూడా సెన్సార్ అభ్యంతరాలకు తలూపేసరికి, తల తిరిగిన శేఖర్‌కపూర్ ఇక ఈ రకం సినిమాలను సొంత డబ్బుతో తీస్తానని ప్రతిన బూనాడు. అప్పుడైతే స్వంత హక్కులుంటాయి కదా!